17 వసంతంలోకి

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప / అన్నమయ్య

25 మంగళవారం, జూన్ 2024 పేజీలు: 08


# ప్రజా పిర్యాదులను నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు

## జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు



కడప కలెక్టరేట్, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించే అర్జీలకు నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వి .విజయ్ రామరాజు తోపాటు జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, డిఆర్వో గంగాధర్ గౌడ్, ఐసిడిఎస్ పిడి శ్రీలక్ష్మి, స్పెషల్ కలెక్టర్ చంద్రమోహన్‌లు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ. అర్జీలకు అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా 6లో

# గ్రామ గ్రామాన 'బెల్ట్' జోరు

అధిక ధరలతో మద్యం ప్రియుల కుదేలు

24 గంటలు అందుబాటులోకి మద్యం

కూల్ డ్రింక్ షాపుల్లో అందుబాటులో

పట్టించుకోని అధికారులు 4 లో




# ఆ అధికారి తీరే వేరు..?!

**ఆయనే అనుమతులిస్తారు... నోటీసులూ ఇస్తారు**

**ద్విపాత్రాభినయం చేయడం అయనకే సాధ్యం**

**ఆ అధికారిపై ఫిర్యాదుల వెల్లువ**

**పరిశ్రమల అనుమతులు కోసం పారిశ్రామికవేత్తలు బెంబేలు**

**నాయకుల వరకు పాకిన ఆ అధికారి బాగోతం**

కడప జిల్లా బ్యూరో మేజర్‌న్యూస్ : నగరం లోని పాత కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్‌లో విధులు నిర్వహిస్తున్న అధి కారులలో ఒకరైన ఫ్యాక్టరీల ఇన్‌స్పెక్టర్ క్రిష్ణ మూర్తి ద్విపాత్రాభినయం ప్రదర్శిస్తూ పారిశ్రామిక వేత్తలకు అనుమతులు మంజూరు చేసే విషయంలో బెంబేలెత్తిస్తున్నారు. కడప జిల్లాలో అంతంత మాత్రంగా ఉన్న పారిశ్రామిక రంగా నికి సహకరించకపోగా ప్రపంచానికి నిజాయితీతో కూడిన అధికారిగా నడుచుకుంటూ తనలో ఒక కోణాన్ని అపుడపుడు వ్యక్తపరచడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. వెళ్లేదేమో పరిశీలనకు ఇచ్చేది పారిశ్రామిక వేత్తలకు నోటీసులు. నోటీసుల అనంతరం పారిశ్రామికవేత్తలు కాళ్లరిగేలా ఆ కార్యాలయం చుట్టూ తిరగడం తిరిగి అదే అధికారి మార్గం సుగమం చేస్తూ అందినకాడికి అందుకోవడం జరుగుతోంది. కార్యాలయంలో కొంతమంది సిబ్బంది ఆయన చాలా నిజాయితీపరుడని, ఎటువంటి పొరపాట్లకు తావివ్వడని చెబుతూనే పై అధికారుల పేరు చెప్పి అధిక మొత్తాలలో వసూలు చేస్తున్నారన్న విషయాలు వెలుగు చూస్తున్నాయి. అసలే పరిశ్రమలు నడవక పారిశ్రామికవేత్తలు అధోగతి పాలవుతుంటే ఇటువంటి అధికారుల వల్ల పరిశ్రమలు జిల్లాకు రాకపోవడం జరుగు తోంది. ఎవరు వెళ్లి అడిగినా నేను చాలా నిజాయితీపరుడినని, ఎటువంటి అక్రమాలకు తావు ఉండదని నమ్మబలుకు తూనే ముడుపులకు తెరలేపుతున్నారు. ఈ విషయం ఆనోటా... ఈ నోటా దాటి ఇటీవల కొలువుతీరిన కొత్తపాలక వర్గాల నాయకుల చెవిలో ఆయన పేరు వినిపిస్తోంది. పారిశ్రామికవేత్తలపై తన శక్తి మేరకు కేసులు పెట్టడం, నోటీసులు జారీ చేయడం, పలు రకాల మనోవేదనలకు గురి చేస్తున్నారు. ఈ అధికారిపై పై అధికారులకు ఉమ్మడి కడప జిల్లాలోని పారిశ్రామికవేత్తలు ఫిర్యాదు చేశారని సమాచారం. ఆ కార్యాలయంలో ఎవరు వెళ్లి ఏ సమాచారం అడిగినా మాకేమీ తెలియదు అనే సమాధానం ఇస్తారు. ఆ సిబ్బంది కూడా ఆయన కనుసన్నల్లో విధులు నిర్వహిస్తూ భయభ్రాంతులకు గురవుతున్నట్లు సమాచారం. ఈయన జిల్లాకు వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు జరిగిన ఉమ్మడి జిల్లాలో అనుమతులపై విచారణ చేపడితే విషయాలు తేటతెల్లమవుతాయి. ఈ విషయమై ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ క్రిష్ణమూర్తిని వివరణ కోరగా "మేము చట్టబద్ధంగానే చర్యలు చేపడుతున్నామనీ, ఎక్కడ కూడా అవినీతికి తావు లేకుండా అనుమతులిస్తున్నామనీ, ఎవరిపైనైనా ఫిర్యాదు చేస్తే చర్యలు చేపడతామని" చెప్పడం గమనార్హం.

# అడ్డొస్తే... ట్రాక్టర్లతో తొక్కిస్తాం..

**రెచ్చిపోతున్న ఇసుకాసురులు .. ప్రశ్నిస్తే దాడులు...**

**తంబళ్లపల్లెలో అక్రమ ఇసుక దందాను అడ్డుకునేది ఎవరు...**

**పెద్దమండ్యం రెచ్చిపోతున్న వైసిపి నాయకులు... మామూళ్ల మత్తులో అధికారులు..!!**



మొలకలచెరువు, మేజర్‌న్యూస్: తంబళ్లపల్లి నియోజకవర్గంలోని తంబళ్లపల్లె, పెద్దమండ్యం మండలాల్లో ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడి 20 రోజులు కావస్తున్న ఇసుక అక్రమ రవాణాను అరికట్టాల్సిన అధికారులు వారికి వత్తాసు పలుకుతున్నారు. దీంతో ఇసుకాసురల దందాకు అడ్డు అదుపు లేకుండా పోయింది. ఎక్కడపడితే అక్కడ ఇసుకను జెసిబిలతో తోడేస్తూ అక్రమంగా ట్రాక్టర్లో తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ముఖ్యంగా తంబళ్లపల్లి మండలంలో ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు. ఇసుకను అక్రమంగా తరలించడంపై ప్రశ్నిస్తే దాడులకు దిగుతూ... ట్రాక్టర్లతో తొక్కి చేస్తామని భయపెడుతున్నారు. దీంతో ఇసుక అక్రమ రవాణాను ప్రశ్నించడానికి గ్రామస్తులు భయపడుతున్నారు. తంబళ్లపల్లె మండలం ఏటిగడ్డ తండా సమీపంలోని పెద్దేరు నుంచి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న వారిని ప్రశ్నించిన గ్రామస్తులతో పాటు పలువురిపై దాడికి యత్నించారు. ఇక్కడి నుండి తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లకు నంబర్లు, రికార్డులు లేకున్నా అడిగేనాదులు లేకుండా పోయారు. ట్రాక్టర్ డ్రైవర్లు మద్యం సేవించి ఇష్టానుసారంగా అతివేగంగా 4లో




# గ్రామాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం సమస్యలపై చర్యలు చేపట్టాలి



బి. కొత్తకోట, మేజర్ న్యూస్ : బి. కొత్తకోట మండలం లోని గ్రామాల్లో ఎక్కడ కూడా తాగునీరు, పారిశుధ్య సమస్యలు తల ఎత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఎంపీపీ లక్ష్మీనరసమ్మ, సింగల్ విండో చైర్మన్ తిరుమల అమర నాథ్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండలం లోని పలు శాఖల అధికారులు వారి ప్రగతి నివేదికను వివరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రజా ప్రతి నిధులు గ్రామాల్లో నెలకొన్న పలు సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నూర్జహాన్, వైస్ ఎంపీపీ ఖాదరవల్లి, ఎంఈఓలు రెడ్డి శేఖర్, భీమేశ్వరాచారి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ దినేష్ కుమార్, ట్రాన్స్ కో ఏఈ గిరి, వెలుగు ఏపీఎం మురళి, ఏపీవో మంజుల, పిఆర్ ఏఈ రజిని, హౌసింగ్ ఏఈ లావణ్య, సర్పంచులు నాగిరెడ్డి, రుక్మిణి, ఎంపీటీసీలు సుబ్బరాయప్ప, యల్లప్ప, రామసుబ్బారెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# లింగాల మాజీ ఎంపీపీ భార్య లక్ష్మి నరసమ్మ నేత్రదానం





లింగాల మేజర్ న్యూస్: లింగాల మండలంలోని పెద్ద కుడాల గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ సుబ్బారెడ్డి భార్య పెద్దమల్లు లక్ష్మి నరసమ్మ (70) సోమ వారం మరణించడంతో ఆమె భర్త మాజీ ఎంపీపీ సుబ్బా రెడ్డి, కుమారులు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, చంద్రహాస్ రెడ్డి, కుమార్తెలు లక్ష్మి నారాయణమ్మ, సరళ, కోడళ్ళు గ్రామ సర్పంచ్ దేవి, మాధురి లు నేత్ర దానానికి అంగీకరిస్తూ స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజుకి సమాచారం టెక్నీషియన్ హరీష్‌తో కలిసి గ్రామానికి వెళ్లి మృతురాలి స్వగృహం నందు పార్థివ దేహం నుండి కార్నియాలను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ మనిషి మరణా నంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేయడం వలన అంధత్వంతో బాధ పడుతూ ఈ లోకాన్ని చూడలేని అంధులకు చూపు ఇవ్వడంతో పాటు మనిషి మరణం తరువాత కూడా ఈ ప్రపంచాన్ని చూసే పుణ్యకార్యం దేవుడు మనిషికి ఇచ్చిన గొప్ప వరమని కుటుంబంలోని వ్యక్తి లేదా సన్నిహితులు మర ణించిన నేత్రదానం ఆవశ్యకతను ఒకసారి గుర్తుకు తెచ్చి 9966509364 లేదా 7093204537 లకు సమాచారం ఇస్తే పార్థివ దేహం వద్దకే వచ్చి కార్నియాలను సేకరించి అంధులకు చూపు ఇచ్చి అంధరహిత సమాజ నిర్మా ణంలో ప్రతి కుటుంబం భాగస్వాములు కావాలని ఆయన కోరారు. సందర్భం గా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులను వైకాపా నాయకులు వైయస్ మదన్ మోహన్ రెడ్డి మండల నాయకులు, బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రమాదకరంగా ఆటో ప్రయాణం



తొండూరు మేజర్ న్యూస్ తొండూరు మండలంలో ఆటో ప్రయాణం ప్రమాదకరంగా మారింది ఆటో వాహన చోదకులు నిబంధనలు తుంగలో తొక్కి పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిం చుకొని వెళ్తున్నారు కొంత మంది ఆటోలో నిల్చని కూడా ప్రయాణిస్తున్నారు. గూడ్స్ ఆటోల్లో కూడా ప్రయాణికుల్ని ఎక్కించుకొని రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో ఆటో ప్రయాణం ఇబ్బందికరంగా మారింది అధిక సంఖ్యలో ప్రయాణి కులను ఎక్కించుకొని కితకిటలాడుతూ వెళ్తుండడంతో పలు సందర్భాలలో అదుపుతప్పి ఆటోలు బోల్తా పడి పలువురు ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు జరుగుతున్నాయి. అనేకమంది గాయాల పాలయ్యారు ప్రమాదాలు జరిగే టప్పుడు కొద్ది రోజులు అధికారులు హడావుడి చేసి కట్టడి చేస్తున్నారు. ఆ తర్వాత పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. రుకులు రవాణా చేసే గూడ్స్ ఆటోల్లో కూడా ప్రయాణికులను ఎక్కించుకొని వెళ్తున్నారు. దీంతో ఆటో చోదకులు తమ ఇష్టం వచ్చినట్టు నడుపుతూ ప్రమా దాలకు కారణం అవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వీటిపై దృష్టి పెట్టి ప్రమా దాలు జరగకుండా చర్యలు చేపడితే మంచిదని పలువురు తెలియజేస్తున్నారు

# అనుమతిలేని లేఅవుట్లపై చర్యలు తీసుకోవాలని వినతి



కడప మేజర్ న్యూస్ : కడప నగర కమిషనర్ కార్యా లయ పరిధిలోని అనుమతిలేని లేఅవుట్‌పై చర్యలు తీసుకోవా లని కడప నగర కమిషనర్ జి. సూర్య సాయి ప్రవీణ్‌చంద్‌కు బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బాల కృష్ణ యాదవ్, కడప అసెంబ్లీ కన్వీనర్ బైరెడ్డి మధుసూదన్‌రెడ్డి, నగర ఇన్‌ఛార్జ్ గోసల శ్రీనివాస రెడ్డిలు వినతిపత్రం అందజేశారు. ఈరోజు కడప నగర కమిషనర్ కార్యా లయంలో వారు ఆయనను కలిసి నగరంలోని ప్లాన్ అప్రూవల్ లేని లేఅవుట్స్ అనుమతి లేని ఇండివిజువల్ ఇళ్ల నిర్మాణాలు ప్రభుత్వ స్థలాలలో ప్రభుత్వ అనుమతి లేకుండా నిర్మిస్తున్న కట్టడాలపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. కమిషనర్ కార్యాలయంలో టీడీపీ పాలనలో నిర్మిత మైన కమీషనర్ కార్యాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో వైయస్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారని ఆ విగ్రహానికి అనుమతి ఉందా లేదా అని కమి షనర్‌కు వినతి చేశారు. అందుకు కమిషనర్ సూర్యసాయి ప్రవీణ్‌చంద్ మాట్లాడుతూ ఇప్పటివరకు ప్లాన్ అప్రూవల్ లేని 178 లేఔట్లను బ్లాక్ చేశా మని మరికొన్ని వాటిపైన కేసులు బుక్‌చేశామని అనుమతిలేని కొన్ని కట్టడా లను కూల్చడం జరిగిందని తెలిపారు. కడప నగరంలోని సమస్యలను తమ దృష్టికి తీసుకు వస్తే పరిష్కారం చేస్తామన్నారు. ప్రతి సోమవారం గ్రీవెన్స్ ప్రతి గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు కళ్యాణ్‌కృష్ణారెడ్డి, నాగిరెడ్డి శ్రీనివాసులు, అమర్నాద్‌రెడ్డి పాల్గొన్నారు.

# రైతులకు 40 శాతం రాయితీతో వేరుశనగ కాయల పంపిణీ



ముద్దనూరు మేజర్ న్యూస్ మండలంలోని బొందలకుంట శెట్టివారిపల్లె ఆర్బికే లల్లో 40శాతం రాయితీ తో వేరుశనగ కాయలను పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి.వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొందలకుంట గ్రామ యంపిటిసి మెంబర్ వెంకట సుబ్బయ్య చేతుల మీదుగా రైతులకు వేరుశనగ ప్యాకెట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు.రైతులకి కనిష్ఠముగా 30 కిలోలు గరిష్టంగా 90 కిలోలు చొప్పున 40 శాతం రాయితో పంపిణీ చేసినట్లు తెలి పారు. బొందల కుంట ఆర్బికే పరిధిలో 106 ప్యాకెట్లు శెట్టివారిపల్లె ఆర్బికేలో 60ప్యాకెట్లు, కొర్రపాడు ఆర్బికేలో 62 ప్యాకెట్లను రైతులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. విత్తనాలు తీసుకున్న ప్రతి రైతు తమ పొలంలో విత్తనం వేసుకుని, సాగు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విత్తనం వేసే ముందు ట్రైకోడెర మ్విరిడి అనే శిలింద్రంతో కిలో విత్తనానికి 8 గ్రాములు కలిపి విత్తనశుద్ధి చేసుకుని విత్తనం వేసుకోవాలని కోరారు.రైతులకు నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేయడమే తమ ఉద్దేశ్యం అని తెలిపారు. రిజిస్ట్రేషన్ చేయించుకుని డబ్బులు చెల్లించిన ప్రతి రైతు ఆర్బికే సిబ్బందిని సంప్రదించి వేరుశనగ ప్యాకెట్లను తీసుకుని వెళ్ళాలి అని తెలిపారు. కార్యక్రమంలో ఆర్బికే సిబ్బంది టి.ప్రశాంత్ కుమార్,యమ్.రాధ, రైతులు పాల్గొన్నారు.

## కట్ట బాలాజీని పరామర్శించిన ముక్కా వరలక్ష్మి



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు టిడిపి సీనియర్ నాయకులు కట్ట బాలాజీ నాయుడుని టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి సతీమణి, ఆయన కుమారులు ముక్క విశాల్‌రెడ్డి, ముక్కా సాయి వికాస్ రెడ్డి పరామర్శిం చారు. ఈ సందర్భంగా ఇటీవల కాలంలో కట్టా బాలాజీ ఆరోగ్యం బాగోలేక ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన నేపథ్యంలో సమాచారం తెలుసు కొన్న ముక్కా వరలక్ష్మి హుటాహుటిన రైల్వేకోడూరు పట్టణంలోని ఆర్ఎస్ రోడ్‌లో ఉన్న బాలాజీ నివాసంలో పరా మర్శించారు. ఈ సందర్భంగా గత ఎన్నికల్లో టిడిపి విజయానికి ఆయన ఎంతో కృషి చేశారని త్వరగా ఆయన కోలుకోవాలని మన స్ఫూర్తిగా దేవుడిని ప్రార్థిస్తున్నట్లు ఆమె తెలిపారు.

# వ్యవసాయ ఇంటిగ్రేడ్ ల్యాబుల ఆకస్మిక తనిఖీ

### సహాయ వ్యవసాయ సంచాలకు ఎం నాగరాజు



బద్వేలు మేజర్ న్యూస్: సోమవారం ఉదయం బద్వేలు వ్యవసాయ మార్కెట్ యార్డు లోని ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్ (సమగ్ర నాణ్యత పరీక్ష కేంద్రం)ను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. పలు రకాల రిజిస్టర్లను పరిశీలిం చడం జరిగింది. విత్తన, ఎరువుల నాణ్యత పరీక్షా విధానం, ప్రమాణాలు అడిగి తెలుసుకోవడం జరి గింది. పరికరాలు, పనిముట్లు, రసాయనముల స్టాక్ వివరాలు పరిశీలిం చడం జరిగింది. 2021-22 నుండి ఇప్పటి వరకూ వివిధ కేటగిరీల కింద లక్ష్యాలు, సాధించిన ప్రగతి సమీక్షించడం జరిగింది. ల్యాబ్ ఏర్పాటు నుండి ఇప్పటి వరకూ 1986 విత్తన, ఎరువుల నమూనాలు విశ్లేషించడం జరిగింది. ఇం దులో 22 నమూనాలు నాణ్యత ప్రమాణాలు (0.60%) లేనివిగా గుర్తిం చడం జరిగింది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు 61 నమూనాలు విశ్లేషిం చడం జరిగింది. రైతులకు విత్తన, ఎరువుల నాణ్యత పరీక్ష ఉచితంగా చేయ బడును. రైతులు సద్వినియోగం చేసుకోవాలని నాగరాజు తెలిపారు.

# సచివాలయాల భవనాలపై తొలగించని మాజీ సీఎం చిత్రం




వీరబల్లి మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన వీరబల్లిలో అధికారుల తీరు ఏమాత్రం మార డం లేదు ప్రభుత్వం మారిన వారి వ్యవహారిక తీరును మార్చుకోవడం లేదు గత ప్రభు త్వం హయాంలో పనిచేసిన విధం గానే అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై మండలం లోని పలువురు ప్రజలు పెదవి విరుస్తు న్నారు. వీరబల్లి మండలం సచివాలయ కార్యాలయంలో ఇంకా గత ప్రభుత్వ వాసనలే ఉన్నాయని పలువురు ప్రజలు వాపోతున్నారు. సచివాలయ భవనం పైన ఇంకా మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి బొమ్మనే దర్శనమిస్తుందని టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా కూడా ఇంకా గత ప్రభుత్వం గుర్తులే దర్శనమిస్తున్నా యని పలువురు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు నిద్రమత్తు వీడి ప్రభుత్వ కార్యాలయాలలో మాజీ ముఖ్యమంత్రికి సంబంధిం చిన ఫోటోలను తొలగించి కొత్త వాటిని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరు తున్నారు. సంబం ధిత అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవా ల్సిన అవసరం ఉందని మండలంలోని పలువురు ప్రజలు కోరుతున్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు విట్ నందు ఉచిత సీట్



రాజంపేట, మేజర్ న్యూస్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విభాగంలో జిల్లాలో అత్యధిక మార్కులు సాధించిన రాజం పేట ప్రభుత్వ జూనియర్ కళా శాల విద్యార్థిని కె. సాయి శ్వేతకు వేలూరు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ యూనివర్సిటీ నందు ఉచిత సీటు (హాస్టల్ ఫీజు, అడ్మిషన్ ఫీజు లేకుండా) ఇవ్వడం జరిగిందనీ, వరుసగా మూడోసారి కళాశాల నుంచి విట్‌నందు ఉచిత అడ్మి షన్ పొందడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ వెంకట రమన రాజు హర్షం వ్యక్తం చేశారు, రాజంపేట కళాశాల నుండి విట్ నందు ఉచిత అడ్మిషన్ పొందిన కె.కీర్తి (2021 2022), యు. శివ సాయి కార్తిక్ ( 2022–2023), కె సాయి శ్వేత (2023 –2024)లను కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకట రమన రాజు అభినందించడం జరిగింది, వరుసగా హ్యాట్రిక్ సాధించడానికి కారణమైన కళాశాల విద్యార్థులను, అధ్యా పక బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

## సమస్యలు పరిష్కరించేందుకే ప్రజా వేదిక

### డివి తహసిల్దారు రమేష్

పులివెందుల మేజర్ న్యూస్ ప్రజా సమస్యలను పరిష్కరించేం దుకే ప్రజా వేదికగా ప్రతి సోమ వారం నిర్వహించడం జరుగుతుం దని ప్రజలు ఈ కార్యక్రమాలను సద్వినియోగం పరుచుకోవాలని పులివెందుల తహసిల్దార్ డివి రమేష్ పేర్కొన్నారు. వాటిలో భాగంగా సోమవారం పులివెందుల తహసి ల్దార్ కార్యాలయంలో ప్రజా వేదిక కార్యక్రమాలు నిర్వహించి ప్రజల నుండి వచ్చిన పలు అర్జీలను స్వీకరించడం జరిగిందని తెలియజేశారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరి అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువు లోపు తప్పని సరిగా పరిష్కారం మార్గాలు చూస్తామని అర్జీదారులకు తెలియ జేస్తూ, ప్రతి సోమ వారము ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజా వేదిక ప్రజల సమస్యల కోసం నిర్వహించడం జరుగుతుందని ప్రజలు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ అవకాశాలను వినియోగిం చుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు

## ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

### టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరి వెంకటరామిరెడ్డి



పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు దేశము గర్వించేలా ఉన్నత శిఖరాలు అధిరోహించి భావితరాలకు ఆదర్శవంతులు కావాలని జడ్పీ హైస్కూల్ పదవ తరగతి విద్యార్థులకు టిడిపి నాయకులు మద్దూరి వెంకట్రామిరెడ్డి ప్రోత్సాహ బహుమతులను అందజేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి జడ్పీ హైస్కూల్ లో చదువుతున్న విద్యార్థులకు పదవ తరగతి ప్రథమ స్థానంలో వచ్చిన ఎన్. హైదవికి 5000 రూపాయలు ద్వితీయ స్థానంలో వచ్చిన ఎల్. మనోజ్ఞకి 3000రూపాయలు తృతీయ స్థానంలో వచ్చిన ఎల్.చరిత 2000 రూపాయలు వచ్చిన విద్యార్థి విద్యార్థుల తల్లిదండ్రులకు వికలాంగుల సంస్థ చైర్మన్ కె. జనార్దన్ రెడ్డి ఆయన సేవ సంస్థ ద్వారా పదివేల రూపాయలు వితరణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ పులివెందుల పట్టణాధ్యక్షుడు మద్దూరు వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు విద్యాభ్యాస సమయంలో సమయం వృధా చేయకుండా, విద్యపై శ్రద్ధ చూపి సమాజాన్ని అర్థం చేసుకొని ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని పట్టుదలతో ముందుకు సాగా లని విద్యార్థులకు సూచనలు సలహాలు అందించారు. కార్యక్రమంలో వేంపల్లి మండలం ఇంచార్జ్ రఘునాథ్ రెడ్డి, విశ్వనాథ రెడ్డి, శివమోహన్‌రెడ్డి, మహ బూబ్ బాషా, తెలుగుదేశం పార్టీకి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి



బి. కొత్తకోట, మేజర్ న్యూస్ : బి. కొత్తకోట నగర పంచాయతీ పరిధి లోని ఆలేటి వాగులో చేపల వేటకు వెళ్లి ఓ వ్యక్తి మృతి చెందినట్లు సీఐ సూర్యనారాయణ తెలిపారు. పోలీసుల కథనం మేరకు... పెద్దతిప్ప సముద్రం మండలం రాపూరి వాండ్లపల్లి పంచాయతీ ఉప్పరవాండ్లపల్లి కి చెందిన రైతు ఎస్. నాగరాజు (53) చేపల వేట కోసం బి. కొత్తకోట సమీపంలోని ఆలేటి వాగుకు వెళ్లాడు. అక్కడ చేపలను వేటాడుతుండగా ప్రమాదవశాత్తు వాగులో పడి మృతి చెందాడు. సోమవారం స్థానికులు గుర్తించి పోలీసులకు సమా చారం అందించారు. సీఐ సూర్యనారాయణ ఘటనా స్థలాన్ని పరిశీలించి, మృతదేహాన్ని వెలికి తీయించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సూర్యనారాయణ తెలిపారు. మృతుడికి భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఉప్పరవాండ్లపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

వేముల మేజర్ న్యూస్: వేముల మండలంలో నేడు అనగా మంగళవారం ఉదయం పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉన్నట్లు వేముల మండల జే.ఈ దినేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం వేముల మండల జే.ఈ దినేష్ కుమార్ మాట్లాడుతూ మండలం లోని 33 కేవీ వేముల ఫీడర్ మరమ్మతులు చేయడం కోసం నేడు అనగా మంగళవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు 33/11 కెవి పెద్దజూటూరు, భూమయ్యగారిపల్లి, రాచకుంటపల్లి సబ్‌స్టేషన్‌లకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును అని, వినియోగదారులు సహకరించాలని వారు కోరారు.

# విచ్చలవిడిగా ప్రభుత్వ నిషేధిత సిగరెట్లు

### ప్రాణాలను హరింప చేస్తున్న విదేశీయ సిగరెట్లు ... ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఎక్కడ?



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల నియోజకవర్గంలో ఏ అంగడిలో చూసినా కూడా విదేశీయ ప్రభుత్వాన్నిషేధిత సిగరెట్లు దర్శనమిస్తూనే ఉన్నాయి. కొంతమంది వ్యాపారస్తులు పులివెందులలో వీటిని చిల్లర అంగళ్లకు భారీగా సప్లై చేస్తున్నారు. ప్రభుత్వ నిషేధిత విదేశీయ ప్యారిస్, షూటర్, తదితర రకాల పేర్లతో ఎలాంటి అనుమతులు లేకుండా వాటిని తెప్పించుకొని ప్రజల ప్రాణాలను హరింపచేస్తూ లక్షల రూపాయలు గడిస్తున్నారు. కొన్ని కంపెనీ సిగరెట్లను బ్యాగులో పైన పెట్టుకుని బ్యాగులో కింద అంతా ప్రభుత్వ నిషేధిత విదేశీయ సిగరెట్లు సప్లై చేస్తున్నారు. ఇవి బజారులో క్రయవిక్రయాలు జరగకూడదని ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని బేక తార్ చేస్తూ వాటిని అంగళ్లకు సప్లై చేస్తున్నారు. కంపెనీ సిగరెట్లు కొనాలంటే 10 , 18 రూపాయలు పెట్టి కొనలేక అదే మోతాదులో ఉన్న ప్రభుత్వ నిషేధిత సీక్రెట్లను ఒక్కొక్క సిగరెట్టు ఒక రూపాయి 2 రూపాయలు తో దొరుకుతున్న అని ప్రజలను వాటిని తీసుకొని తాగుతున్నాడంతో ఆరోగ్యం క్షమించు పోతుంది. కంపెనీ సిగరెట్లు ఒక ప్యాకి ధర వంద రూపాయలు, 180 రూపాయలు ఉంటే ఈ ప్రభుత్వ నిషేధిత ప్యారిస్, షూటర్, మొదలగు సిగరెట్లు ప్యాకీ ధర 20 రూపాయలు మాత్రమే ఈ సిగరెట్లు కంపెనీ సిగరెట్లను పోలి ఉండడంతో అవి తక్కువ ధరతో వస్తున్నాయని ధూమపానం సేవించేవారు. ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేసి వాటిని రోజుకు రెండు మూడు ప్యాఖీలు సిగరెట్లు కాలుస్తున్నారు. ప్రభుత్వాలు ఈ సిగరెట్ తాగడం వలన ఊపిరితిత్తులు పాడైపోవడం, గుండెకు సంబంధించిన వ్యాధులు రావడం జరుగుతుందని టీవీలలో సినిమా హాల్లో పబ్లిసిటీ చేస్తున్నప్పటికీ ఈ ప్రభుత్వ నిషేధిత సిగరెట్లు అమ్మేవారు పులివెందులలో ఎక్కువై పోయారు. అవి అమ్మకూడదు అని తెలిసినప్పటికీ వారి వెనకాల బడా నాయకులను పెట్టుకుని విచ్చలవిడిగా వ్యాపారం చేస్తున్నారు. ఈ సిగరెట్లు మార్కెట్లో తక్కువ ధరకు దొరుకుతుండడంతో విద్యార్థులు వాటికి బానిసలవుతున్నారు. ఈ సిగరెట్ లో వాడే పొడి అతి తక్కువ నాసిరకపు పొడి వాడి తక్కువ ధరకు ప్రాణాలను హరింపజేసే సిగరెట్లు తయారు చేస్తున్నారు. కొంతమంది ఈ సిగరెట్లలోని పొడిని తీసివేసి వాటిలో బంగ్యాకు పొడిని ఎక్కించుకొని వాటిని సేవిస్తున్నారు. ఒక బీడీలకట్ట కొనాలంటే 15 ,20 రూపాయలు పెట్టాల్సి ఉంటే, అదే విదేశీయ సిగరెట్లు 20 సిగరెట్లు 20 రూపాయలకే ఇస్తున్నారు అంటే వాటితో ఎంత ప్రమాదం వాటిల్లుతుందో అర్థం చేసుకోవచ్చు, ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వ నిషేధిత విదేశీయ సిగరెట్లను ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలో ఎక్కువ క్రయవిక్రయాలు జరపడం చాలా బాధాకరంగా ఉందని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సిగరెట్లు మార్కెట్లో దొరుకుతుండడంతో పిల్లల ఆరోగ్యాలు ఎక్కడ పాడు చేసుకుంటా రఅని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .10 15 సంవత్సరాల యువకులు ఈ సిగరెట్లను ఎక్కువ మోతాదులో సేవిస్తున్నట్లు అర్థమవుతుంది. వైద్యులు ఈ సిగరెట్లు తాగడం వలన ఊపిరితిత్తులు దెబ్బ తినడమే కాకుండా గుండెకు సంబంధించిన వ్యాధులు కూడా వస్తాయని చెబుతున్నప్పటికీ ప్రజలు వాటిని లెక్క చేయక అదే సిగరెట్లు ను ఎగబడి కాలుస్తున్నారు. ఏది ఏమైనాప్పటికీ పోలీస్ అధికారులు స్పందించి ప్రభుత్వ నిషేధిత సిగరెట్ల అమ్మే వారి పై దాడులు జరిపి కఠినంగా శిక్షించాలని వారు కోరుతున్నారు.

## ఏపీ స్టూడెంట్స్ జేఏసి జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం

### అన్నమయ్య జిల్లా అధ్యక్షుడిగా గంగరాజు ఎంపిక



మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలోని స్థానిక విశ్వ హిత డిగ్రీ కళాశాలలో ఆంధ్ర ప్రదేశ్ స్టూడెంట్స్ జెఏసి అన్నమయ్య జిల్లా జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. జిల్లా అధ్యక్షుడిగా గంగరాజుని నియమిస్తున్నట్లు ఏపీ స్టూడెంట్ జెఏసి రాష్ట్ర అధ్యక్షులు హేమాద్రి యాదవ్ తెలిపారు.ఇందులో భాగంగా హేమాద్రి యాదవ్ మాట్లాడుతూ ప్రతి జిల్లాలో నూతన కమిటీలు వేస్తూ ముందుకు వెళ్తున్నామని చెప్పారు. అనంతరం ఏపీ స్టూడెంట్స్ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అనిల్‌కుమార్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉత్తన్నలు మాట్లాడుతూ త్వరలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కమిటీలు పూర్తి చేసి కార్యాచరణ అజెండా ను ప్రకటిస్తామన్నారు. కార్యక్రమంలో మదనపల్లి నియోజకవర్గ ఏపీ స్టూడెంట్ జేఏసీ అధ్యక్షులు నరసింహులు, తిరుపతి జిల్లా అధ్యక్షులు గార్లపాడు శ్రీధర్, జేఏసీ నాయకులు గణేష్, నారాయణ, ప్రదీప్, పురుషోత్తం, మల్లికార్జున, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ ను కలిసిన నల్లిపోగు నాగేశం



అట్లూరు, మేజర్ న్యూస్: రాష్ట్రంలో సుమారు గా 27 వేల మంది విఆర్ఏ లు పని చేస్తున్నారని రాష్ట్రంలో విఆర్ఏలు ఎదుర్కొంటున్న సమస్యలను సోమవారం మంత్రి నారా లోకేష్ ను ఆయన నివాసంలో ఏపీ వీఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నల్లిపోగు నాగేశం కలిసి సమస్యలను విన్నవించారు రాష్ట్రంలో రెవిన్యూ శాఖలో వీఆర్ఏ వ్యవస్థ ఏర్పడినప్పటి నుండి గ్రామాలలో ప్రభుత్వ సంబంధమైన విధులను వీఆర్ఏలు నిర్వహిస్తున్నారని ప్రభుత్వం ఇస్తున్న చాలీచాలని వేతనంతో కుటుంబ పోషణకు ఇబ్బందిగా గడుపు తున్నారని రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఉద్యోగస్తులు అండగా నిలిచారన్నారు వీఆర్ఏలకు పే స్కేల్ పెంచి ఆదుకోవాలని, నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని నామిని విఆర్ఏలను రెగ్యులర్ చేయాలని అటెండర్, వాచ్మెన్ , డ్రైవర్‌లకు విఆర్ఓ లుగా పదోన్నతి కల్పించి ఆదుకోవాలని ఏపీ వీఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ తరపున కలిసి విన్నవించారు.

## జాతీయస్థాయిలో అన్నమాచార్య విద్యార్థుల ప్రతిభ



రాజంపేట, మేజర్ న్యూస్: రాజంపేట అన్నమాచార్య ఇంజనీ రింగ్ కళాశాలలో ఇటీవల జరిగిన స్వయం నేషనల్ ప్రోగ్రామ్ ఆన్ టెక్నికల్ ఎన్‌హ్యాన్స్ అండ్ లర్నింగ్ (ఎన్.పి. టి. ఈ.ఎల్) ఎగ్జామ్ నందు జాతీయ స్థాయిలో ఉన్న ఐఐటి, ఎన్.ఐ.టి యూనివర్సిటీలతో పోటీపడి 67వ స్థానం సొంతం చేసు కుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఎం.వి నారాయణ తెలియ జేశారు. ఇందులో 8 మంది టాపర్స్ గాను ఒకరు గోల్డ్ టాపర్ గాను, 223 మంది సిల్వర్ టాపర్ గాను, 705 మంది ఎలైట్ సాధించారని ప్రిన్సిపాల్ వెల్లడిం చారు. అనంతరం ఎన్.పి.టి.ఎల్ పరీక్షలలో ప్రతిభచాటిన విద్యార్థులను కళాశాల వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, డీన్ స్టూడెంట్ ఎఫైర్ డాక్టర్ ఎం సుబ్బారావు, వివిధ విభాగాల హెచ్.ఓ.డీలు, ఎన్.పి.టి.ఈ.ఎల్ కో–ఆర్డినేటర్ డాక్టర్ ఎన్ కిషోర్ కుమార్ అభినందించారు. ఈనెల 22వ తేది జరిగిన ఎన్.పి.టీ.ఎల్ లోకల్ ఛాప్టర్ ఎస్.పీ.ఓసీ ఫెలిస్టేషన్ కమ్ అవేర్ నెస్ వర్క్ షాపు నందు 67వ ర్యాంక్ వచ్చినందుకు ఎన్.పీ.టీ.ఎల్ కో–ఆర్డినేటర్ డాక్టర్ నంద్యాల కిషోర్‌కుమార్ అవార్డు అందుకున్నారు. దీంతో కళాశాల యాజ మాన్యం, ప్రిన్సిపాల్, డీన్స్, వివిధ విభాగాల హెచ్ఓడీలు, అధ్యాపకులు డాక్టర్ నంద్యాల కిషోర్ కుమార్ ను అభినందించారు.

## అమ్మ కోసం మొక్కను నాటండి



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఈనెల 23 నుండి జూలై 6 వరకు అమ్మ కోసం మొక్కను నాటండి అనే కార్యక్రమంలో భాగంగా పులివెందులలోని నూతన మెడికల్ కాలేజీ మరియు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో బిజెపి జిల్లా అధ్యక్షుడు వంగల. శశి భూషణ్ రెడ్డి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యత పాటించడం ప్రతి భారతీయుడి బాధ్యత అని, గ్లోబల్ వార్మింగ్ ను నియంత్రించడంలో ఇది తోడ్పడుతుందని అలాగే సకాలంలో వర్షాలు, పడటంలో సహకరిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతి శాఖ కన్వీనర్ భాను , అసెంబ్లీ కన్వీనర్ మహేష్ ,సుష్మ, వై నవీన్ రాజశేఖర్, శ్రీరాములు, లక్ష్మీదేవి ,లక్ష్మయ్య, వాజ్పేయి, మురళి, టీవీఎస్ భాస్కర్ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# తక్కువకాలం పంటలపైనే రైతుల మొగ్గు

## పప్పు ధాన్యాల సాగుపై ఆసక్తి

రాజుపాళెం, మేజర్‌న్యూస్: పంట సాగులో తక్కువ కాలం పంటలపై రైతులు ఆసక్తికనబరుస్తున్నారు. పెట్టుబడులు కూడా అందుకు తగినట్లుగానే ఉండడంతో ఆ రకం పంటలను రైతులు ఎన్నుకుంటున్నారు. ఈ ప్రాంతంలో సెప్టెంబర్ మాసంలో మినుము,పెసర పంటలు అక్టోబర్ నెలలో విస్తారంగా శనగ పంట సాగు చేస్తారు ఈ పంటలు 90 రోజుల కాలం వ్యవధిలోనే రైతులకు చేతికి దిగుబడులు వస్తాయి. పంట నూర్పిల్లుకూడా యంత్రాల సహాయంతో వ్యవసాయపనులువేగవంతమవుతున్నాయి. ఈ పప్పు ధాన్యాలకు మార్కెట్లో కూడా అనుకున్న మేర మంచి ధరలు పలుకుతున్నాయి. క్వింటాల్ శనగలు రూ6,800 మినుములురూ9,300 పెసర్లురూ8,200వేలల్లో ధరలు ఉన్నాయి కేంద్ర ప్రభుత్వం కూడా అందుకు అనుగుణంగా ఏటేటా పప్పు దాన్యాలకు మద్దతు ధర ప్రకటిస్తూ వస్తోంది. ఈ పంట సాగులో సకాలంలో విత్తనం ఒక మాదిరి వర్షం కురిస్తే ఎకరాకు 10 క్వింటాళ్ల దిగుబడి సాధించవచ్చు అందుకే రైతులుతక్కువకాలంలోపండేపంటలనుఎన్నుకుంటున్నారు. రాజుపాళెం మండలంలో గత కొని ఏండ్ల పంట సాగును పరిశీలిస్తే శనగ పంట సాగు 13 నుంచి 14 వేల ఎకరాల్లో మినుము 6 నుంచి 9000 ఎకరాల్లో పంట సాగవుతూ వస్తోంది ఈ పంటల ద్వారానే పశుగ్రాసం కూడా రైతులు అందుకుంటున్నారు. శనగ పంట సాగులో పెద్దమడియం తర్వాత జిల్లాలో రెండో స్థానంలో రాజుపాళెం మండలం నిలుస్తుంది. ఈ పంట సాగులో నాలుగు లేదా ఐదు సార్లు పంటపై పురుగుమందులు పిచికారి చేస్తారు మినుములో పురుగుల ఉధృతిని బట్టి పది నుంచి 12 సార్లు పురుగుమందులు చల్లుతారు. వచ్చిన పప్పు ధాన్యం దిగుబడులకు ఇళ్లల్లో నిల్వ ఉంచుకుంటే పురుగు ఆశించి నష్టం వాటిల్లే అవకాశం ఉన్నందువల్ల ఈ పరిస్థితుల్లో ఎక్కువగా గోదాముల్లో ఈ ధాన్యాన్ని నిల్వ ఉంచుకుంటారు. అక్కడ ధాన్యం పురుగు పట్టకుండా సంరక్షిస్తారు. పప్పు ధాన్యానికి పురుగు ఆశిస్తుందని సన్న చిన్న కారు రైతులు దిగుబడును చేతికి వచ్చిన వెంటనే తమ ఉత్పత్తులను వ్యాపారస్తులకు విక్రయిస్తారు అప్పట్లో సరైన ధర లేకున్నా అమ్మకాలు సాగించడం వల్ల అనుకున్న ధరలు రైతులు పొందలేక పోతున్నారు భూమి విస్తీర్ణం ఎక్కువ ఉన్న కొంతమంది రైతులే పంట దిగుబడులను గోదాములకు తరలిస్తారు. వ్యాపారస్తులు గోదాముల్లో నిల్వ ఉంచుకున్న సరుకులు మార్కెట్లో సరైన ధర వచ్చినప్పుడు అమ్ముకోవడం వల్ల వారికే ప్రయో



జనం తప్ప రైతులకు అనుకున్న మేర ప్రయోజనం దక్కడం లేదు గతంలో పప్పు ధాన్యానికి గోదాముల బాండు రసీదుతో రైతులకు ఎక్కువగా రుణాలు అందించే వారు ధరలు ఆటుపోటులను బట్టి కాలక్రమన ప్రభుత్వ రంగ సంస్థ బ్యాంకులు రుణాలు అనుకున్న మేర ఇవ్వడం లేదు ఎక్కువగా ప్రైవేటు రంగ బ్యాంకుల ద్వారానే రుణాలు పొందుతున్నారు అది కూడా పరిమితంగా ఇస్తున్నారు ప్రస్తుతం ఎక్కువగా పప్పు ధాన్యాల పంట సాగుకు ఈ ప్రాంతంలోని నల్లరేగడి భూములు అనుకూలంగా ఉన్నాయి ఎక్కువగా విస్తారంగా నల్ల రేగడి ప్రాంతం ఉంది ఏది ఏమైనా ఈ ప్రాంతానికి తగినట్లుగా తక్కువ కాలంలో పండే పప్పు ధాన్యాలవంగడాలను ఉ వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు అనువుగా అభివృద్ధి చేయాల్సి ఉంది ఇప్పటికే చాలా రకాల విత్తనాలు రైతులకు అందుబాటులోకి వచ్చాయి రైతుకు సరైన విత్తనం అందిస్తేనే మంచి దిగుబడులు సాధించవచ్చు మార్కెట్లో దుకాణాల్లో దొరికే కొన్ని రకాల నాసిరకం విత్తనాల వల్ల కొంతమంది రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చిందికేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తోడ్పాటు అందించి రైతులను ఆధునిక వ్యవసాయం పప్పు ధాన్యాల సాగులో మరింత ముందుకు తీసుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# గ్రామ గ్రామాన 'బెల్ట్' జోరు

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: అసలే మ ద్యం ధరలు పెరిగి సామాన్యులు ఆరోగ్యంతో పాటు ఆర్థి కంగాను చిటికిపోతున్నారు. ప్రభుత్వాలు ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తూ మాటలు చెప్పడం తప్పిస్తే, మద్యం వలన సామాన్యుల బ్రతుకులు బుగ్గి పాలు కావడం తప్ప ఒరిగిందేమీ లేదు. ప్రస్తుతం ఆంధ్ర రాష్ట్రంలో మద్యం రే ట్లు గత ఐదు సంవత్సరాలుగా భారీగా పెరిగి సామాన్యుడి నడ్డి విరుస్తున్నాయి. అయితే గత కొంతకాలంగా ప్రతి గ్రామంలోనూ బిల్ట్ షాపుల జోరు అధికమవడం, రెగ్యులర్ షాపులు 11 గంటలకు తెరుచుకుంటూ ఉండడంతో మ ద్యానికి బానిసలైన వారిని ఆసరాగా చేసుకుని గ్రామాలలో ఎక్కడపడితే అక్కడ బెల్ట్ షాపుల జోరు కనిపిస్తుంది. గ్రామాలలోని కొన్ని కూల్ డ్రింక్ షాపులు బార్లుగా దర్శన మిస్తున్నాయి. మరి పట్టించుకోవాల్సిన అధికారులు ఈ విషయం తెలిసిన చూసి చూడనట్లు వ్యవహరించడం, ప్రభుత్వానికి ఆదాయం కావాలంటే మద్యం అధికంగా అమ్మడమే మార్గం అని కొందరు అధికారులు మద్దతు ఇవ్వడంతో బెల్ట్ షాపులు ఎక్కడపడితే అక్కడ పుట్టగొడు గుల్లా దర్శనమిస్తున్నాయి.

### అధిక రేట్లతో లబోదిబో..

గతంలో ఎన్నో ప్రభుత్వాలు మద్యపాన నిషేధం అమ లు చేస్తామని ఎన్నికల్లో హామీలు ఇచ్చి మాట తప్పి మండ లానికి ఒక మద్యం షాప్ ఏర్పాటు చేసి నాన రకాల బ్రాం డ్లను తెచ్చి అధిక రేట్లు కు అమ్మితే సామాన్యుడు మద్యం కొనలేక మానేస్తాడని సాకు చెప్పి ప్రతి మండల కేంద్రంలో ఒక మద్యం షాపులు ఏర్పాటు చేస్తే అంత దూరం నుండి మండల కేంద్రానికి వచ్చి మద్యం కొనలేక మానేస్తాడని మద్యం పాలసీ ఏర్పాటు చేశారు. కానీ కొంతకాలానికి గ్రామాల్లో వీది వీధిన అనధికార బెల్ట్ షాపుల వల్ల బ్రాందీ విస్కీ బీరులు దొరుకుతుండడంతో జిల్లాలోని పలు గ్రామా ల్లో మద్యం ఏరులై పారుతోంది అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడంతో 24 గంటలు గ్రామాల్లో మద్యం అందుబాటులోకి వస్తుంది. దీనివల్ల కూలీ పని చేసుకుని జీవనాధారం పొందే వారి కుటుంబాల్లో పోషణ కరువు అవుతుంది. ప్రభుత్వ మద్యం షాపుల్లో చీప్ లిక్కర్ క్వార్టర్ బాటిల్ రూ.130లు ధర ఉండగా అనధికార బెల్ట్ షాపుల్లో 200 అమ్ముతున్నారు. మద్యం పిచ్చి ఉన్నవారు చేసేది ఏమీ లేక 200 రూపాయలు పెట్టి మందు త్రాగుతున్నారు. ఎక్కువ మద్యం పిచ్చి ఉన్న నిరుపేదలు రోజుకు 500 కూలి సంపాదిస్తే ఒకటిన్నర క్వార్టర్ బాటిల్ కు 300 రూపాయలు వాటర్ ప్యాకెట్ కు గ్లాసులకు వంద రూపాయలు పోగా మిగిలిన 100 రూపాయలు సిగరెట్ బీడీలకు ఖర్చుపెట్టి ఖాళీ జేబుతో ఇంటికి వెళ్లి తను తన కుటుంబ సభ్యులు పస్తులు ఉంటున్నారు. దీంతో ఎన్నో

మొదటి పేజీ తరువాయి




కుటుంబాలు తినడానికి తిండి లేక ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ప్రభుత్వం మారిన అధికారుల తీరు మాత్రం మారలేదని, ఇప్పటికై నా కొత్త ప్రభుత్వం దీనిపైన దృష్టి పెట్టి మద్యం రేట్లను నియంత్రించి గ్రామా లలో అనధికారిక బెల్ట్ షాపులను లేకుండ చేసి పేద కుటుంబాలు రోడ్డున పడకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

### జిల్లా కేంద్రం సమీపంలోని భారీగా బెల్ట్ షాపులు

అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి సమీపంలోని మండలాలలో, ముఖ్యంగా రామాపురం మండలంలో ఎక్కడ చూసినా చిల్లర దుకాణాలుగా బెల్ట్ షాపులు దర్శనమిస్తున్నాయి. మారుమూల గ్రామాలలో కూడా మండల కేంద్రంలో దొరికే అన్ని బ్రాండ్లు దొరుకుతుండడం, 24 గంటలు మద్యం అందుబాటులో ఉండడంతో మద్యం పిచ్చి ఉన్నవారు భారీ ధరకు మద్యం కొనుగోలు చేస్తూ ఆరోగ్యంతో పాటు, కుటుంబాన్ని కూడా నాశనం చేసుకుంటున్నారు. మరి జిల్లా కేంద్రానికి కూత వేటు దూరంలో ఈ బెల్ట్ షాపులు బహిరంగంగా కొనసాగుతున్న అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం గమనార్హం. మరి ఇప్పటికైనా చర్యలు తీసుకుని మద్యం బారి పడి చితికి పోతున్న కొన్ని కుటుంబాలైనా కాపాడతారేమోనని పలువురు బాధితులు ఆశగా ఎదురు చూస్తున్నారు.

## ఫిర్యాదులపై సత్వరం స్పందించి న్యాయం చేయాలి : ఎస్పీ సిద్దార్ద్ కౌశల్




కడప క్రైం, మేజర్‌న్యూస్ : జిల్లాలో బాధితులు పోలీసు శాఖకు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ' (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమంలో బాధితులతో స్వయంగా ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. సైబర్ క్రైమ్ బారిన పడ్డ బాధితులు ఫిర్యాదు మేరకు సంబంధిత పోలీస్ అధికారులకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్.పి గారు సూచించారు. ప్రజలకు సైబర్ క్రైమ్ కు సంబంధించి ఎలాంటి సమస్య ఉన్నా ఆన్ లైన్ వెబ్ సైట్ www.cybercrime.gov.in ద్వారా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో, టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయవచ్చని ప్రజలకు జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ సూచించారు.

## అడ్డొస్తే... ట్రాక్టర్లతో తొక్కిస్తాం..

మొదటి పేజీ తరువాయి



ట్రాక్టర్లు నడుపుతుండడంతో ఆ మార్గంలోని గ్రామస్తులు వనికి పోతున్నారు. పెద్దమండ్యం మండలంలో పలువు వైకాపా నాయకులు రాత్రివేళల్లో జెసిబి సాయంతో ఇసుకను లోడ్ చేసి పగలు ట్రాక్టర్లతో తరలిస్తున్నారు. గత వైకాపా ప్రభుత్వంలో కూడా వీరు ఇష్టారాజ్యంగా తరలించి కోట్లు అర్జించారు. ప్రస్తుత ప్రభుత్వంలో కూడా అధికారులకు మామూలు ఇస్తూ వారి ఆటలు సాగిస్తున్నారు. ఈ విషయాన్ని అధికారులకు తెలియజేసిన వారు తమకేమీ తెలియనట్లుగా వ్యవహరించి వత్తాసు పలుకుతున్నారు. పెద్దమండ్యం మండలంలో కూడా ఓ వైకాపా నేత ఇసుక తరలిస్తూ ప్రస్తుత ఎమ్మెల్యే అండ దండలతో తరలిస్తూ ఎదురు వచ్చిన వారిని మీ అంత చూస్తా అంటూ బెదిరింపులకు గురి చేస్తున్నాడు. అనుచరులకు అండగా నిలుస్తూ ఇసుక దందా సాగిస్తున్నాడు. మండలంలోని కుషావతి (కంజు) సమీపంలో నుంచి పెద్ద ఎత్తున ఇసుక తరలిస్తున్నారు. వర్షాకాలం కావడంతో ఇసుక కృత్రిమ కొరత ఉన్నట్లుగా సృష్టించి లోడ్ ధర 3000 నుంచి 4000 వరకు అమ్ముతున్నారు. అధికారులు మాత్రం రోడ్డుపై వచ్చిన అనామకు వాహనాలు సీజ్ చేసి జరిమాను విధిస్తున్నారు. వైసిపి నేతల ఇసుక ట్రాక్టర్లు మాత్రం చూసి చూడనట్లు వదిలేస్తున్నారు. అధికారులు స్పందించి ఇసుక అక్రమ దందాను అరికట్టాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.

### హవా సాగిస్తున్న ఎస్సై డ్రైవర్ :-

తంబళ్ళపల్లి నియోజకవర్గంలోని ఓ మారుమూల మండలానికి చెందిన ఎస్సై డ్రైవర్ అధికారులకు తెలియకుండా పేకాట, కోడి పందెం ఆడిస్తూ లక్షలు సంపాదిస్తున్నాడు. ఇదేమని స్టేషన్ లో పనిచేసే సిబ్బంది ప్రశ్నిస్తే వారిపై కూడా మాటలు యుద్ధం సాగిస్తున్నాడు. ఎస్సైకు అరకోరా మామూలు ఇస్తూ చిన్నమండెం నుంచి వచ్చే వారితో పేకాట ఆడిస్తూ లక్షల సంపాదిస్తున్నాడు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేసిన ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శలు వినిపిస్తున్నాయి.

# ఎమ్మెల్యే షాజహాన్ బాషా సుడిగాలి పర్యటన

### సమస్యలపై దృష్టి సారించాలని అధికారులకు ఆదేశం



మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు. సోమవారం పట్టణంలో ఆయన సుడిగాలి పర్యటన నిర్వహించారు. ముందుగా నీరుగట్టువారిపల్లె వాసులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. ఇందులో భాగంగా తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యతనిస్తామన్నారు. ప్రజలకు ఏ అవసరం వచ్చినా తనను సంప్రదించవచ్చునన్నారు.అదేవిధంగా అధికారులు ప్రజల సమస్యలను సత్వరమే తెలుసుకొని వాటి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. ప్రజలు తనపై ఎంతో నమ్మకం ఉంచి తనను ఎమ్మెల్యే గెలిపించారని,వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పాలన అందిస్తానన్నారు. బెంగళూరు బస్టాండ్ వద్ద బ్రిడ్జి ప్రమాదకర స్థితిలో ఉందని, మరమ్మత్తులు చేయించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని కమిషనర్ ప్రమీలను ఆదేశించారు. ఆయన వెంట టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# డీఎస్పీని సన్మానించిన మాజీ ఎమ్మెల్సీలు



జమ్మలమడుగు మేజర్ న్యూస్ జమ్మలమడుగు నియోజకవర్గంలో శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించిన డిఎస్పీ డాక్టర్ యస్వంత్ కు మాజీ ఎమ్మెల్సీలు దేవగుడి నారాయణరెడ్డి, శివనాథ రెడ్డి అభినందనలు తెలియజేశారు. సోమవారం ఉదయం స్థానిక డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పీని కలిసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునుపెన్నడూ లేనంతగా సాధారణ ఎన్నికలు ప్రశాంతంగా జరిపడం సంతోషించతగ్గ విష యం అన్నారు. బ్రిటిష్ కాలంలో నిర్మించిన డీఎస్పీ బంగ్లా ఆవరణము అపరిశుభ్రంగా ఉండేది అలాంటి దానిని ఇప్పుడు పరిశుభ్రంగా తయారు చేయించడం గర్వించదగ్గ విషయం అన్నారు. జమ్మల మడుగు పట్టణానికి డిఎస్పీ కార్యాలయం ఆవరణం ఒక కళ గా ఉందని తెలిపారు. చివరగా డి.ఎస్.పి టిడి యస్వంత్ ను సన్మానించి అభినందనలు తెలపారు. అనంతరం డిఎస్పీ అభినందనలు తెలిపినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నపసుపుల శ్రీనివాసులు రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పొన్నతోట శ్రీనివాసులు, జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి తుమ్మలూరు మల్లికార్జున, పాండు, మైలవరం రాజారెడ్డి ఇతర తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### టిడిపి ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ పులివెందుల నియోజకవర్గ ప్రజలకు ప్రతి ఒక్కరికి ప్రజా సమస్యలపై అందుబాటులో ఉంటానని, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టిడిపి ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పత్రికా ముఖంగా సమాచారాన్ని తెలియజేస్తూ మంగళవారం ఉదయం నుండి తన స్వగృహం లో ప్రజా సమస్యలకు అందుబాటులో ఉంటా నని, ప్రజలు వారి వారి సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కార మార్గాన్ని చూపే విధంగా చర్యలు చేపడతామని, పులివెందులలో అందు బాటు లో ఉంటానని పుర ప్రజలకు తెలియజేస్తూ ఈ విషయాలను సద్వినియోగపర్చుకోవాలని తెలియజేశారు.

# జనసేన రాష్ట్ర కార్యదర్శిని కలిసిన రాయచోటి మైనార్టీ నేతలు

రాయచోటి, మేజర్ న్యూస్: జనసేన పార్టీ రాష్ట్ర సెక్రెటరీ మై ఫోర్స్ మహేష్ ను మదనపల్లి లోనిఆయనపార్టీకార్యాలయంలో సోమవారం జిల్లా కేంద్రం రాయచోటి కి చెందిన ప్రముఖ మైనార్టీ నేతలు ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్,అత్తార్ యహియా బాష, దర్బార్ భాషలు కలిశారు. ఈ సందర్భంగా వారు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మై ఫోర్స్ కి మర్యాదపూర్వకంగా శాలువా కప్పి పూలహారంతో సన్మానించారు. అనంతరం కూటమి తరుపున ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నదానిపై వారు చర్చించుకున్నారు.

# కష్టాలను ధైర్యంగా ఎదుర్కొందాం... రానున్నవి మంచిరోజులే

### మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్ కష్టాలను ధైర్యంగా ఎదుర్కొందాం, మళ్ళీ మంచిరోజులు వస్తాయి ఎవరూ అధైర్యపడొద్దు, రాబోవు కాలం మనదే, ప్రతి కుటుంబంలో మనం చేసిన మంచి ఉంది, మనపట్ల ప్రజలకు విశ్వాసం ఉంది, భవిష్యత్ మనదే అంటూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైసీపీ నాయకులకు కార్యకర్తలకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం పులివెందులలోని భాకరాపురంలో ఉన్న క్యాంపు కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మూడవరోజు నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమాల్లో భాగంగా కార్యకర్తలు, ప్రజలు, నేతలు, అభిమానులతో మమేకమ య్యారు. అందరినీ పేరుపేరునా పలకరించి వారి కష్టసుఖాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి పార్టీ శ్రేణులతో ముఖాముఖి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతి నిధులు, మాజీ నేతలతో కూడా చర్చిస్తూ కార్యకర్తలు, నాయకులు ఎవరూ అధైర్యపడవద్దు, పార్టీ అండగా ఉంటుందని, అందరం కలిసి కట్టుగా ముందుకు వెళ్ళాల్సిన అవసరం ఉందని వివరించారు. రానున్న కాలంలో ప్రతీ కార్యకర్తకు తనతో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తోడుగా ఉంటుందని వైఎస్ జగన్ భరోసానిచ్చారు. మనం చెప్పిన మంచి పనులన్నీ చేశాం, మనం చేసిన మంచి ప్రతీ కుటుంబంలో ఉంది, అందుకే ప్రజలకు మన పైనే విశ్వాసం ఉందని, నిరంతరం ప్రజాశ్రేయస్సుకు అనుగుణంగా అడుగులు వేయాలని శ్రేణులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పులివెందులలోని క్యాంపు కార్యాలయం కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, ప్రజలతో కిక్కిరిసిపోయింది. కష్టకాలంలో పార్టీ కార్యకర్తలకు నేతలు అండగా నిలబడాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతి నిధులకు వైఎస్ జగన్ సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# ప్రజల సమస్యలు అడిగి పరిష్కరించండి

### పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టండి ...త్రాగునీటి సమస్య ఉండకూడదు

## మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి




వల్లూరు మేజర్ న్యూస్ ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి తక్షణమే పరిష్కరించాలని కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు, వల్లూరు మండలంలో ఉప మండల అధ్యక్షుడు గంగయ్య అధ్యక్షానా మండల పరిషత్ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు, సమావేశానికి ముఖ్య అతిథిగా కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అభివృద్ధి చంద్రబాబు నాయుడు లక్ష్యం, ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా పెంచిన పెన్షన్లు జులై 1వ తేదీ నుంచి ఇస్తారన్నారు, వల్లూరు మండలంలో గ్రామం అభివృద్ధి చెందాలన్నారు, మా సొంత మండలం నుంచి అధికారులను దాటుకొని నా వద్దకు సమస్యలు రాకూడదని తెలిపారు, ప్రజల ప్రతి సమస్య వెంటనే స్పందించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు, మండల పరిధిలోని లేబాక గ్రామంలో నీటి ట్యాంకిని శుభ్రపరచలేదని పంచాయతీ కార్యదర్శి జాఫర్ కు చెప్పిన పట్టించుకోలేదని గ్రామ ప్రజలు వాపోయారు, అలాగే పైడికాలువ లో త్రాగునీటి సమస్య ఉంది ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పట్టించుకోలేదని వారిపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు, మండల పరిధిలోని ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి నీరు అందేలా చూడాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే, గత ప్రభుత్వంలో మాదిరి ప్రజలకు ఎక్కడే గాని అన్యాయాలు జరగకుండా చూడాలని ప్రజల సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు, గతంలో రైతులకు పథకాలు అమలు కావడంలో అన్యాయం జరిగిందని రైతులు చెబుతున్నారు రైతులకు న్యాయం చేయాలని మండల వ్యవసాయ అధికారిని ఆదేశించారు, మండల పరిధిలోని ప్రతి స్కూలు అభివృద్ధి చెందాలి, ఉపాధ్యాయుల కొరత ఉన్నట్లయితే తమ దృష్టికి తేవాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు, అన్ని శాఖల అధికారులు మండల అభివృద్ధి కొరకు కృషి చేయాలని ఆదేశించారు, అన్యాయంగా పేదల భూములు వేరే వారిపై ఎక్కించడం అలాంటివి జరిగితే చర్యలు తీసుకుంటామని రెవిన్యూ అధికారులకు తెలిపారు, ఈ కార్యక్రమంలో యువ నాయకుడు పుత్తా సాయి నరసింహారెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు లేబాక నాగేశ్వరరెడ్డి, తాసిల్దార్ అమర్నాథ్, ఎంపీడీవో విజయభాస్కర్, ఈవోపీఆర్డి ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి సాయి జ్యోతి, మండల విద్యాశాఖ అధికారులు లీలమ్మ, ఏపీఓ సుధారాణి, ఏపీఎం శైలజా దేవి, డాక్టర్ ఫణింద్ర, పంచాయతీరాజ్ ఏఈ పవన్ కుమార్, హౌసింగ్ ఏఈ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, ఇరిగేషన్ ఏఈ, పశు వైద్యాధికారి, మండల విద్యుత్ అధికారి దానియేలు, సర్పంచులు, ఎంపీటీసీలు, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు తీరు మారుకోకపోతే రెడ్ బుక్‌లోకి పేర్లు నమోదు

### టీడీపి ఇంచార్జ్ ప్రవీణ్ రెడ్డి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎన్నడూ కడప జిల్లాకు ప్రాధాన్యత ఇవ్వని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారం కోల్పోయాక కడప జిల్లాకు చేరుకోవటం హాస్యాస్పదంగా ఉందని, జిల్లాకు ఒక చిన్న పరిశ్రమ కూడా ఆయన హయాంలో దక్కలేదని ప్రొద్దుటూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో టిడిపి ఇంచార్జ్ ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ, రానున్న రోజులలో వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎవరిని ఓదార్చటానికి ఓదార్పు యాత్ర చేపడుతున్నారో చెప్పాలని ఆయన ప్రశ్నించారు? సంవత్సరం రోజుల వరకు ప్రజా సమస్యలపై ప్రశ్నించను అన్న రాచమల్లు వ్యాఖ్యలను ఆయన ఖండిస్తూ, ప్రజా సమస్యలపై నాయకులు అధికార పక్షాన్ని ప్రశ్నిస్తే తప్పు లేదని అభిప్రాయపడ్డారు. ప్రొద్దుటూరులోని పోలీసు అధికారులు, పలు శాఖల అధికారులు ఇప్పటికీ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి ఆయన బావమర్ది పాతకోట బంగారు మునిరెడ్డికి వత్తాసు పలుకుతూ, ఇసుక అక్రమ రవాణాలో సహకరిస్తున్నారని తీవ్ర ఆరోపణలు గుప్పిస్తూ, త్వరలో వారి పేర్లు లోకేష్ వద్దనున్న రెడ్ బుక్ నందు పొందుపరచనున్నట్లు హెచ్చరించారు. సమావేశంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి : ఎంపీడీవో



ములకలచెరువు, మేజర్‌న్యూస్: మొలకలచెరువు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతము వర్షాకాలం అయినందున మండల ములోని అన్ని గ్రామ పంచాయితీల పరిధిలో పారిశుధ్య కార్యక్రమములు తీసుకోవలసిన ముందు జాగ్రత్త చర్యలపై గ్రామ పంచాయితీ కార్యదర్శులు/ సర్పంచులు తగిన చర్యలు చేపట్టాలని ఎంపీడీవో పోలప్ప ఆదేశించారు. గ్రామములలో వర్షపు నీరు నిల్వ లేకుండా చర్యలు గైకొనవలెను. గ్రామములలో గల మురుగు నీటి కాలువలను శుబ్రము చేయించవలెను. త్రాగు నీటి సరఫరా పైప్ లైన్ల లీకేజీలను అరికట్టవలెను. గ్రామములలో పేడ దిబ్బలను లేకుండా చర్యలు గైకొనవలెను. గ్రామములలో ఏదేని అనారోగ్య ఉపద్రవములు సంభవించినచోవెంటనే సమీప ప్రాధమిక ఆరోగ్య కేంద్రములో తెలియ చేయవలెను.గ్రామ పంచాయితీలో తప్పనిసరిగా తగినంత బ్లీచింగు పౌడరు, సున్నము, ఇతర పారిశుధ్య సామాగ్రి నిల్వ వుంచు కొనవలెను. గ్రామములలో క్రమబద్ధముగా దోమల నివారణ కొరకు ఫాగింగ్ చేయిం చవలెను. వీధి కొలాయిల వద్ద అపరిశుబ్రముగా లేకుండా చూడవలెను. పశు వుల త్రాగునీటి తొట్టీలను శుబ్రము చేసుకోవాలని సూచించారు.

## ఏపీ మానవవనరుల,ఐటీ శాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు

### శుభాకాంక్షలు తెలిపిన తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు



మదనపల్లె, మేజర్‌న్యూస్ : ఏపీ మానవవనరుల,ఐటీ,ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రిగా మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్ సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు.ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణానికి చెందిన తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు,టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ప్రణవ్ గోపాల్,తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడులతో కలిసి నారా లోకేష్ కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భం గా శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ యువగళం పాదయాత్ర ద్వారా ఎన్నికల కు ముందు టిడిపి శ్రేణుల్లో నారా లోకేష్ స్పూర్తిని నింపారన్నారు.అప్పటి వైకా పా ప్రభుత్వ ఆగడాలను ప్రజలకు వివరించడంలో సఫలీకృతులయ్యారన్నారు. తద్వారా జూన్ 4వ తేదీ వెలువడిన ఫలితాల్లో 164 ఎమ్మెల్యే స్థానాలు,ఎంపీ స్థానాల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించడంలో ఆయన క్రియాశీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు.ఏపీ అభివృద్ధికి తన తండ్రి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో కలిసి పనిచే యనున్నారన్నారు. ఆయన సారథ్యంలో ఏపీలో ఐటీరంగం మరింత పరుగులు పెడుతుందని, యువతకు భరోసా లభిస్తుందని ఆయన వెల్లడించారు

## ఎల్ఐసి డివిజనల్ కార్యాలయం ప్రారంభించిన ఎల్ఐసి జోనల్ మేనేజర్లు శ్యాంసుందర్, పునీత్ కుమార్



కడప సిటీ, మేజర్‌న్యూస్ : కడుపలో ఎల్ఐసి డివిజనల్ కార్యాలయం ప్రారంభించి 47 సంవత్సరాల అయిందని, డిజిటల్ సేవలు లక్ష్యంగా డివిజ నల్ కార్యాలయాన్ని సెంట్రలైజ్డ్ ఏసీ సేవలతో ఆధునీకరించుకోవడం సంతో షించదగ్గ ముందడుగు అని జోనల్ మేనేజర్లు లిఎల్ కె శ్యామసుందర్, పునీత్ కుమార్ అన్నారు. ఈరోజు ఆధునీకరించబడ్డ డివిజనల్ కార్యాలయాన్ని జ్యోతి ప్రజ్వలనంతో వారు ప్రారంభించి మాట్లాడుతూ కస్టమర్ల ఆకాంక్షలు పెరిగా యని, వారికి డిజిటల్ సేవలందించే దిశగా పయనిస్తున్నామని అన్నారు. పాల సీదారులతో దృఢమైన బంధం దిశగా జవాబుదారీతనంతో కూడిన సేవలు అందిస్తామని, ఏజెంట్స్ రిక్రూట్మెంట్ రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున చేపడతా మని అన్నారు. డివిజనల్ ఆఫీస్ ఆధునీకరణ నాణ్యమైన రీతిలో కేవలం 6 నెలల కాలంలో పూర్తిచేయడం అరుదైన విషయమని లిచీఫ్ ఇంజనీర్లు శ్రీనివాసరావు, స్వామి అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మార్కెట్ దిశగా ఎల్ ఐసి తన ఆధిపత్యం నిలుపుకునే దిశగా కడప డివిజన్ పనిచేస్తుందని సీనియర్ డివిజనల్ మేనేజర్ రవికుమార్ అన్నారు.ఆధునీకరణ కార్యక్రమం లో కీలక భూమిక పోషించిన ఇంజనీరింగ్ అధికారులు శ్రీనివాస్, సుదర్శన్ రెడ్డిలను ఉన్నతాధికారులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ మేనే జర్లు సత్య శ్రీనివాస్, సత్యప్రసాద్, చలపతి, చంద్రకళ పాల్గొన్నారు. పండగ వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకున్న సిబ్బంది జోనల్ అధికా రులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో లిసంఘాల నాయకులు ఎల్లారెడ్డి, సంజయ్, రఘునాథరెడ్డి, ఆనందరావు, రెడ్డి భాస్కర్, సుధీకర్‌లి తదితరులు పాల్గొన్నారు. లివ్యాఖ్యతగా ముడియం కిషోర్ కుమార్ వ్యవహరించారు.లి ఈ సందర్భంగా వ్యాపార పోటీల్లో విజేతలైన ఏజెంట్లకు, డెవలప్మెంట్ ఆఫీసర్లకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సేల్స్ మేనేజర్ సాల్మన్ రాజు, ప్రొడక్ట్ మేనేజర్ రామకృష్ణలి ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివిజనల్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు.

## ప్రజా పిర్యాదులను నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు

మొదటి పేజీ తరువాయి

నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని సూచించారు. అంతే కాకుండా వైఎస్ఆర్ జిల్లాను.. డయేరియా రహిత జిల్లాగా మార్చేందుకు అధికారులందరూ కృషి చేయాలన్నారు. వర్షాకాలంలో ఎక్కడా కూడా తాగునీటి కలుషితం కాకుండా, మురికి నీటి కుంటలు లేకుండా మున్సిపల్, పంచాయతీ అధికారులు దృష్టి సారించలా న్నారు. ప్రజారోగ్య భద్రతకు అత్యంత ప్రధాన్యతనిస్తూ పారిశుద్ధ్య చర్యలను ముమ్మరం చేయాలన్నారు. ఓవర్ హెడ్ ట్యాంకుల్లో క్లోరిన్ టాబ్లెట్స్, పబ్లిక్ కుళాయిల వద్ద బ్లీచింగ్ పౌడర్ వేయాలని, విద్యాసంస్థలు, పబ్లిక్ గ్యాదరింగ్ ప్రదేశాలు, మార్కెట్ లను పారిశు ధ్యం లోపించకుండా చూడలన్నారు. నీటి నిల్వలు ఉన్నచోట గంబూజియా చేపలను పెంచాలని స్మాబండిత్. అధికారులను ఆదేశించారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు ఇందులో జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## బోధన ఆసుపత్రి తనిఖీ చేసిన ఢిల్లీ బృందం




మదనపల్లె, మేజర్‌న్యూస్ : మదనపల్లె సర్వజన బోధన ఆసుపత్రిని సోమవారం ఢిల్లీ బృందం అధికారులు తనిఖీ చేసినట్లు కళాశాల మెడికల్ సూపరింటెండ్ డాక్టర్ జమున తెలిపారు. మదనపల్లె జిల్లా ఆసుపత్రిని మెడి కల్ కళాశాలగా మార్చడంతో పాటు ఆసుపత్రిని సర్వజన బోధనాసుపత్రిగా చేశారు. అప్పట్నుంచి ఆసుపత్రిలో 350 పడకలతో రోగులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించి డాక్టర్లతో వైద్య సేవలు అందిస్తున్నారు. మెడికల్ కళాశా లను కొనసాగించడానికి అన్ని వసతులు ఉన్నాయా..? లేదా అని ఢిల్లీ బృందం పరిశీలించింది. ఈ నివేదికను ఢిల్లీలోని అధికారులకు అందజేయ నున్నారు. నివేదిక ఆధారంగా కళాశాలకు అనుమతి రానున్నట్లు తెలిసింది. ఢిల్లీ బృందం తనిఖీల సమయంలో ఆస్పత్రి మెడికల్ సూపర్ ఇంటెండెంట్ ఎం ఎస్ రాజు, ఆర్ యం వో ప్రసాద్ రాజు, ప్రిన్సిపల్ జమున, సిబ్బంది పాల్గొన్నారు.

# వైయస్ఆర్సీపీ అవినీతి నేతలపై చర్యలు తప్పవు

### అన్నా క్యాంటీన్ భవనాన్ని పరిశీలించిన చమర్తి

### మైనింగ్ మాఫియా పై చోద్యం చూస్తున్న ప్రభుత్వ అధికారులు






రాజంపేట, మేజర్‌న్యూస్: ప్రజలు వైకాపా పార్టీని ఘోరాతి ఘోరంగా,ఓడించినప్పటికీ వైసీపీ నాయకులు మాత్రం ప్రజాధనాన్ని అక్రమ మైనింగ్,ఇసుక లూటీ చేయడం ఆపలేదన్నారు. ఇప్పటి కైనా ఇటువంటి దుశ్చర్యలను వైసిపి నాయకులు మానుకోవాలని, అధికారులు కూడా వారి అడుగు లకు మడుగులు ఒత్తడం మాను కోవాలని తన క్యాంప్ కార్యాల యం నందు ఏర్పాటుచేసిన విలేక రుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజే శారు. ఎన్నికల హామీలలో భాగంగా వృద్ధులకు,వికలాంగులకు, వితంతు వులకు, చెప్పిన మాట ప్రకారం పెంచిన పెంపుతో సహా అదనంగా గడిచిన మూడు నెలలకి 3000 రూపాయలు కలిపి 7000 రూపాయల మొత్తాన్ని ఒకటో తేదీ నాడే పింఛన్దారులకు అందిస్తామని,మంత్రివర్గ సమావేశం నందు కూడా చర్చించారని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.అలాగే పేద ప్రజల ఆకలి తీర్చడమే,మా ప్రభుత్వ లక్ష్యంగా గత ప్రభుత్వం మూసివేసిన అన్న క్యాంటీన్ మరలా పున ప్రారంభిస్తూ పేద ప్రజలకు కడుపునిండా అన్నం పెట్టాలని ఉద్దేశంతో ఐదు రూపాయలకే పట్టెడు అన్నం పెడుతున్నామని,ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అయినప్పటికీ ప్రజా సంక్షేమమే మా ప్రభుత్వం ముఖ్య లక్ష్యమన్నారు.అంతకుముందు ఆర్%ఊ%బి అతిథి గృహం ఎదురుగా వున్నా అన్నా క్యాంటీన్ భవనాన్ని మున్సిపల్ కమిషనర్ మరియు మున్సిపల్ అధికారులతో కలిసి ఆయన పరిశీలించి అధికారులకు పలు సలహాలు సూచ నలు చేశారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాంబాబు, ఏ.ఈ నారా యణ, వి.ఆర్.ఓ సుబ్రహ్మణ్యం,పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం,రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్,పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు,పార్లమెంటు అధికార ప్రతినిధి అద్దేపల్లి ప్రతాప్ రాజు, కౌన్సిలర్లురాజేష్,మనుబోలు వెంకటసుబ్బయ్య,మాజీ డైరెక్టర్ గుల్జార్ భాష, తెలుగు యువత పార్లమెంట్ అధికార ప్రతినిధి సింగన పరుశురాం నాయుడు, పార్లమెంట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సూర్యనారాయణ రాజు,రాజంపేట మండల పార్టీ ఉపాధ్యక్షులు ఆర్ సతీష్ కుమార్ రాజు, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు జడ శివకుమార్, నాయి బ్రాహ్మణ రాష్ట్ర నాయకులు రామ కృష్ణ, ఐటిడిపి మేడా ముని,తెలుగు యువత పట్టణ ప్రధాన కార్యదర్శి సుహెల్,పలు శాఖల అధికారులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హత్యా రాజకీయాలకు కేరాఫ్ హరూన్ భాష

## హరూన్ రౌడీయిజం గురించి మాట్లాడటం హాస్యాస్పదం

## బీటెక్ రవి వద్ద 10 లక్షలు తీసుకున్నది వాస్తవం కాదా

## గతంలో ఒక హత్య కేసులో ప్రధాన నిందితుడు హారున్ కాదా?

## గత మున్సిపల్ ఎన్నికల్లో గాజులు ఖాదర్ బాషాపై దాడి చేసింది నువ్వు కదా?

## టిడిపి పట్టణ అధ్యక్షులు బోనుమల ఖాదర్‌వలీ

రాయచోటి, మేజర్‌న్యూస్: హత్య రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ 4వ వార్డు వైసిపి కౌన్సిలర్ హారున్ భాష అని తెలుగుదేశం పార్టీ రాయచోటి పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదర వల్లి ఆరోపించారు. సోమవారం నాడు తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 4వ వార్డ్ వైసిపి కౌన్సిలర్ కొలిమి హరూన్ భాషా వాక్యలకు ఘాటుగా స్పందించారు. తన ఇంటిపై దాడి చేయించింది టిడిపి వారే అని అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని, మొన్న జరిగిన ఎన్నికల్లో దాడికి పాల్పడిన వారు ఎవరు వెంట ఉన్నారు ఒకసారి చూసుకోవాలని హితవు పలికారు. దాడి చేసిన వారికి మీకు ఏమైనా సమస్యలు ఉంటే మీరు చూసుకోవాలి కానీ ఈ ఘర్షణను టిడిపి వారిపై నెట్టడం సరికాద న్నారు. మున్సిపల్ చైర్మన్ పదవి పై నువ్వు చేసినవన్నీ అసత్య ప్రచారాలు అన్నారు. నేను మున్సిపల్ చైర్మన్ పదవి అడిగింది నిజమైతే మీకు పిల్లలు ఉన్నారు నాకు పిల్లలు ఉన్నారు, ఏ పవిత్ర ప్రదేశంలో అయినా పిల్లలపై ప్రమాణానికి నేను సిద్ధం మీరు సిద్ధమా అని సవాల్ విసిరారు. వైసీపీలో ఉన్న నువ్వు నా సహాయం కోరి వస్తే కాదనకుండా చేశాను. దాడి జరిగిన రోజు 7వ వార్డ్ కౌన్సిలర్ బావ రబ్బాని ఫోన్ చేస్తే పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్లాను అనే అవసరమైతే విచారించుకోవాల న్నారు. వైసీపీలో ఉంటూ టిడిపి ఎమ్మెల్సీ ఎన్నికలలో నా మద్దతు మీకే అంటూ టిడిపి క్యాంపులో బీటెక్ రవి వద్ద 10 లక్షలు తీసుకున్నది నువ్వా కాదా అని ప్రశ్నించారు. గతంలో ఒక హత్య కేసులో ప్రధాన నిందితునిగా ఆరోపణలు ఎదుర్కొని కాపాడమని నా సహాయం కోరిన వ్యక్తి హరూన్ భాషా కాదా అని ప్రశ్నించారు. అదేవిధంగా తన తోటలో జూదం ఆడిస్తూ తుపాకులు, ఆయుధాలను పెట్టుకునే నువ్వు రౌడీయిజం గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. అంతేకాకుండా గత మున్సిపల్ ఎన్నికల్లో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర బాషాపై దాడి చేసి రక్త గాయాలు చేసింది నువ్వు కాదా అని ఒకసారి అంతర్మాదనం చేసుకోవాలన్నారు. అదే మున్సిపల్ ఎన్నికల్లో నా తల్లిని కింద కూర్చోబెట్టి అవమానపరిచావు అది గుర్తు లేదా ప్రశ్నించారు. అంతే కాకుండా నా భార్యను బయటకు గెంటి వేశారు ఇక నాపై జరిగినటు వంటి హింస గురించి చెప్పడానికి మాటలు కూడా చాలవు. ఏ పార్టీ వారు అయినా సాయం కోరి తన దగ్గరికి వస్తే సహాయం చేసే గుణం తప్ప హింసించే గుణం తనది కాదన్నారు. నీతి తప్పినా రాజకీయాలు నేన్నేన్నడూ చేయలేదని చెప్పారు. మార్కెట్ యార్డ్ పదవి కోసం ఒక నాయకుని పంచన చేరి పదవి పొందిన వెంటనే నమ్మిన వాడిని మోసం చేసినటువంటి గుణం గల నువ్వు రాజకీయాల గురించి మాట్లాడు తున్నావు. ఒక దర్గాకు సంబంధించిన ఆస్తుల ఆదాయ విషయంలో త్వరలోనే విచారణ జరిపిస్తానన్నారు. అంతేకాకుండా రాజకీయాన్ని అడ్డుపెట్టుకొని స్థలాలు,ఇళ్లను కబ్జా చేసి నిందలు నాపై మోపడం ఎంతవరకు సమంజసం అన్నారు. గత ఐదు సంవత్సరాలు అధికారంలో ఉన్నది మీ వైసిపి పార్టీ వారే కదా మీరు మాట్లాడిన దాంట్లో నిజం ఉంటే నాపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. మాజీ శాసన సభ్యులు పలుమార్లు ఫోన్ చేసి తగిన గుర్తింపు ఇస్తామన్నా సున్నితంగా తిరస్కరించిన వ్యక్తిని నేను అన్నారు. అంతేకాకుండా గతంలో బెదిరించి రాజీ చేసుకున్న హత్య కేసు పై విచారణ వేయించి రీ ఓపెన్ చేయించి బాధితులకు తగిన న్యాయం చేస్తానని తెలిపారు. ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని ఆయన సూచించారు.



# మలేరియా వ్యతిరేక మాసోత్సవం కార్యక్రమం

## వైద్యాధికారి రేష్మ



తొండూరు, మేజర్‌న్యూస్ : తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యందు సోమవారం డాక్టర్ రేష్మా ఆధ్వర్యంలో సిబ్బంది మరియు ప్రజలతో కలిసి మలేరియా వ్యతిరేక మాసోత్సవం సందర్భంగా మలేరియా వ్యాధి పై అవగాహన కొరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షం నీటిని గుంతలు, మురికి కాల్వలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి తద్వారా దోమలు పెరగకుండా చూడాలి అన్నారు, రాత్రి సమయంలో వేపాకు పొగ, ఆలౌట్ వాడుట,దోమ తెరలు వాడుట ద్వారా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మరియు జ్వరం వచ్చిన వెంటనే ఆసుపత్రులకు వెళ్లి వెంటనే రక్త పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. చిన్న దోమ –పెద్ద ప్రమాదం, దోమ కుట్ట రాదు – దోమ పుట్ట రాదు, డ్రై డే – ఫ్రైడే లాంటి నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. తర్వాత మల్లెల, మదూరు గ్రామ ఆరోగ్య కేంద్రాల యందు జరుగుచున్న అడల్ట్ బిసిజి వాక్సినేషన్ కార్యక్రమం హెల్త్ ఎడ్యుకేటర్ మల్లయ్య, క్షయ సూపర్ వైజర్ నాగల నాయక్ తనిఖీ చేశారు, ర్యాలీ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆరోగ్య అధికారిని రమణమ్మ, సూపర్వైజర్ శశికళ మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# కారు ఢీకొని గ్రీన్ అంబాసిడర్‌కు గాయాలు



రామాపురం మేజర్‌న్యూస్: మండలంలోని గువ్వల చెరువులో సోమవారం రోడ్డు ప్రమాదంలో గ్రీన్ అంబాసిడర్ రెడ్డి నాయక్‌కు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి కసి రెడ్డి గారి పల్లి సుగాలి తండకు చెందిన రెడ్డి నాయక్ సోమవారం గువ్వలచెరువులో రోడ్డు దాటుతుండగా కారు వేగంగా ఢీ కొట్టింది. దీంతో రెడ్డి నాయక్ తీవ్ర గాయాల య్యాయి. స్థానికులు పోలీసులు అక్కడికి చేరుకొని పరిస్థితి విషమంగా ఉండడంతో హుటాహుటిన ఆసుపత్రికి తీసుకువెళ్లారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రామాపురం ఎస్ఐ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి తెలిపారు.

# ఉపాధ్యాయులకు అవగాహన సదస్సు

## - వర్క్ షాప్ ఎంతో ఉపయోగకరం

## - కరస్పాండెంట్ బి.చక్రపాణి రెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు వర్క్ షాప్ అవగాహన సదస్సు నిర్వహించారు. సోమవారం ఆ పాఠశాల ఆవరణంలో వర్క్ షాప్ క్లాస్ రూమ్ మేనేజ్మెంట్ నిర్వాహకుడు అజీత్ కుమార్ ఆధ్వర్యంలో పలు మెళకువలు గురించి వివరించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ ఈ వర్క్ షాప్ ద్వారా తరగతి గదుల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధించాల్సిన నూతన పద్ధతులు గురించి తెలియజేసేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. విధ్యార్థులు కూడా ఉపాధ్యాయులు బోధించే బోధన పట్ల శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో టెక్నాలజీ రంగంలో విధ్యార్థులు ఏవిధంగా ముందుకెళ్లాల్లో చక్కగా వివరించారు. అలాగే అజీత్ కుమార్ ను కరస్పాండెంట్ తో పాటు డైరెక్టర్లు చేతన్ రెడ్డి, చైతన్య రెడ్డి లు ఘనంగా సత్కరించారు.

# పారిశుద్ధ్యం పై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

## ఎంపీడీవో కృష్ణమూర్తి



తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్: తంబళ్లపల్లె మండలంలోని ఇరవై ఒక్క గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రతి గ్రామంలో తాగునీటి కాలుష్యం లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని ఎంపీడీవో కృష్ణమూర్తి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అశోక్ లు హెచ్చరించారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, కార్యదర్శులు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బందితో జరిగిన సమీక్షలో వారు మాట్లాడుతూ మండలంలో వర్షం ప్రభావంతో తాగునీటి కాలుష్యం ఏర్పడే ప్రమాదం ఉందని అధికార యంత్రాంగం ముందస్తుగా తాగునీటి పరీక్ష పరికరాల ద్వారా నీటిని సేకరించి ల్యాబ్ కు పంపడానికి సహకరించాలన్నారు. తాగునీటి వనరుల వద్ద పారిశుద్ధం తో పాటు దోమల నివారణకు మలాథియన్ పిచికారి, వాటర్ ట్యాంకుల్లో బ్లీచింగ్ తో శుభ్రం చేయించాలని అదేవిధంగా ప్రజలకు ఆరోగ్య సూత్రాలపై సూచనలు సలహాలు చేయాలని తెలిపారు. మండలంలో ఎక్కడైనా తాగునీటి కాలుష్యం, పారిశుద్ధ్యం పై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, కార్యదర్శులు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపి తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం..

## మండల కన్వీనర్ పాలగిరి సిద్ధ



ములకలచెరువు,మేజర్ న్యూస్: ములకలచెరువు మండలం పెద్దపాలెం గ్రామ సచివాలయంలో తంబళ్ళపల్లి నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ దాసరిపల్లి జయ చంద్ర రెడ్డి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ పాలగిరి సిద్ధ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే మా నాయకుడు చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవి రమణ, నాగేంద్ర ,తంబళ్ల శివన్న, మధు ,ప్రతాప్ నాయుడు, ప్రతాప్,ఆది, భాస్కర్ నాయుడు ,రవి కిరణ్ ,గంగాద్రి, గొల్లపల్లి రవి, శివ, రమణమూర్తి ,పెద్దపాలెం మాజీ సర్పంచ్ రమణ, గణేష్, రెడ్డప్ప, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# కిషోర్ అన్న గెలుపు అభివృద్ధికి మలుపు : బి చంద్రమ్మ



పీలేరు మేజర్‌న్యూస్ : పీలేరు నియోజకవర్గం శాసనసభ్యుడిగా నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి గెలుపు అభివృద్ధికి మలుపు అని గత పది సంవత్సరాలుగా అభివృద్ధి అంటూ ఏమీ జరగలేదని సీతారామ లక్ష్మణ ఆలయ కమిటీ చైర్మన్ పీలే నియోజకవర్గం వడ్డెర్ల సంఘం అధ్యక్షురాలు బి చంద్రమ్మ సోమవారం తెలిపారు. 10 సంవత్సరాల మునుపు కిషోర్ కుమార్ రెడ్డి అన్నయ్య నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ నియోజకవర్గంలోని ఆరు మండలాలలో చెప్పలేనని అభివృద్ధి పనులు జరిగాయని ప్రతి మండలం ప్రతి గ్రామం ప్రతి వీధిలోను సిమెంట్ రోడ్లు మురికినీటి కాలువలు విద్యుత్ దీపాలు వేయించారని పీలేరు పట్టణంలో రైల్వే అండర్ బ్రిడ్జ్ సదుంమార్గంలో ఓవర్ బ్రిడ్జ కె.వి పల్లి మండలం జిల్లెల్ల మంద వద్ద పించా నదిపై ఓవర్ బ్రిడ్జి కలికిరి కలకడ మార్గమధ్యంలో ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణాలు జరిగాయని కలికిరిలో సైనిక్ స్కూల్ జేఎన్టీయూ యూనివర్సిటీ, పాలిటెక్నిక్, వ్యవసాయ కేంద్రాలు ఏర్పాటు చేశారు అని 10 సంవత్సరాల వైసిపి పాలనలో ఇలాంటి అభివృద్ధి జరగలేదని అభివృద్ధి శూన్యమని భూ కబ్జాలు అక్రమంగా మట్టి తవ్వకాలు ఇసుక దోపిడీ కల్తీ మద్యం అమ్మకాలు మరియు ఆ పార్టీకి చెందిన నాయకులు పార్టీని అడ్డం పెట్టుకొని కోట్లాది రూపాయలు సంపాదించుకున్నారని ఆమె తెలిపారు. కిషోర్ కుమార్ రెడ్డి కాలనీ అభివృద్ధి భూ బకాసురుల చెరలో ఉన్న ప్రభుత్వ భూములను వెనక్కి తీసుకొని అర్హులైన వారందరికీ ఇంటి పట్టాలు పెన్షన్లు రేషన్ కార్డులు ,చింతపర్తి ,పీలేరు మార్కెట్ కమిటీలు అభివృద్ధి చేస్తారని సాగునీటి తాగునీటి సరఫరాలను చర్యలు తీసుకుంటారని ఐదు సంవత్సరాలపాటు మనకందరికీ మంచి రోజులే అని చంద్రమ్మ తెలిపారు.

## ఆత్మహత్య చేసుకోబోయిన చంద్ర

### ప్రాణాలు కాపాడిన పోలీసులు

వల్లూరు మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ఆదినిమాయపల్లి ఆనకట్ట డ్యామ్ లో ఆత్మహత్యకు ప్రయత్నించిన వ్యక్తిని గమనించిన పోలీసులు నీటిలో మునిగిపోతున్న వ్యక్తిని పోలీస్ సిబ్బందితో కలిసి రిస్కు చేసి కాపాడిన వల్లూరు సబ్ ఇన్స్పెక్టర్ కత్తి వెంకటరమణ, వివరాల్లోకెళ్తే రౌండ్స్ నిమిత్తము మండల పరిధిలో పోలీసులు తిరుగుతుండగా ఆదినిమాయపల్లి ఆనకట్ట దగ్గరకు వెళ్లేసరికి ఆదిన్మాయపల్లికి ఆనకట్ట డ్యాంలో నీటిలో మునిగి ఆత్మహత్య చేసుకోబోయిన వ్యక్తి ని గమనించిన పోలీసులు వెంటనే డ్యామ్ లోకి దిగి వారి దగ్గర ఉన్న తాడులతో నీటిలో రిస్కు చేసి అతని కాపాడారు, పెండ్లీమర్రి మండలం మాచునూరు గ్రామానికి చెందిన ముగ్గురు స్నేహితులు కలిసి డ్యామ్ లోకి సరదాగా వచ్చినట్టు సమాచారం, కానీ వారిలో ఒకరు చంద్ర నీటిలో మునిగి ఆత్మహత్య చేసుకోబోతుండగా అతనిని కాపాడి కౌన్సిలింగ్ ఇచ్చి స్నేహితులకు అప్పజెప్పి వారి గ్రామానికి తీసుకెళ్లమని చెప్పిన ఎస్సై..

## ప్రొద్దుటూరులో దారుణ హత్య



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ స్థానిక పట్టణంలో సోమవారం దారుణ హత్య జరిగింది. వివరాల్లోకెళితే... పట్టణంలోని వైఎంఆర్ కాలనీలో ఓ మాజీ ఎమ్మెల్యే ఇంటి ఎదురుగా నివాసం ఉంటున్న వెంకట మహేశ్వర రెడ్డి అనే వ్యక్తి హత్యకు గురయ్యాడు. ఇతను భారతీ సిమెంట్ ఫ్యాక్టరీలో పని చేస్తున్నాడని, ఇతడిని హత్య చేసిన వ్యక్తి భూమిరెడ్డి రామచంద్రారెడ్డి అని ప్రాథమికంగా పోలీసులు నిర్ధారించారు. కాగా ఇక్కడ విశేషమేమంటే సంఘటనా స్థలంలో మృత దేహం కనిపించలేదు. ఇల్లంతా రక్తపు మరకలు, శరీర భాగాలు ఉన్నాయని, నిందితుడే మృత దేహాన్ని తీసుకొని వెళ్ళి ఉంటా డని పోలీసులు భావిస్తున్నారు. కాగా మృతుని తల్లి ద్వార్సల సుబ్బరత్నమ్మ తన కుమారుని చంపింది రామచంద్రారెడ్డి అని చెబుతున్నదని, 20 ఏళ్లుగా రామచంద్రారెడ్డి, సుబ్బరత్నమ్మలు వైఎంఆర్ కాలనీలో ఒకే ఇంటిలో సహజీ వనం చేస్తున్నారని సమాచారం. కాగా నిండితుడు మృతుని శరీరం ముక్కలు గా చేసి రాయల్ కౌంటీ దగ్గరలో కేసి కెనాల్ లో వేసినట్లు పోలీసులు గుర్తించారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పెనగలూరులో సీన్ రివర్స్



పుంజుకుంటున్న టిడిపి

ఎన్నికలలో తగ్గిన వైసిపి మెజారిటీ

వైసీపీ ఓటమితో పక్కచూపులు చూస్తున్న నేతలు..

ఎన్నికల ముందే కీలక నేతల పార్టీ మార్పు

రూపానంద రెడ్డి నాయకత్వానికి

జై కొడుతున్న పలువురు..



పెనగలూరు, మేజర్ న్యూస్: రైల్వే కోడూరు నియోజకవర్గం లో వైసీపీకి కంచుకోటగా ఉండి విజయంలో కీలక పాత్ర వహించే అతి ముఖ్యమైన మండలంగా పేరు పొందిన పెనగలూరు మండలంలో ఇటీవల జరిగిన ఎన్నికల నుండి సీన్ రివర్స్ అయింది. ప్రతి ఎన్నికలలో భారీ మెజార్టీ సాధించి వైసిపి విజయానికి కీలకంగా మారిన మండలంలో ఈసారి మాత్రం తక్కువ మెజార్టీ సాధించడం, పలువురు నాయకులు వైసిపి పై అసంతృప్తితో టీడీపీలో చేరడం, రైల్వే కోడూరు నియోజకవర్గంలో వైసీపీని మట్టి కరిపించి కూటమి తరపున జనసేన అభ్యర్థి ఘన విజయం సాధించడంతో ఇప్పుడు అందరి చూపు టిడిపి వైపు మళ్ళింది. తమకు డోకా లేదు అనుకునే మండలంలోని మెజార్టీ చాలా వరకు తగ్గిపోవడం, జనసేన అభ్యర్థి విజయం సాధించడం, టిడిపి ఇన్చార్జ్ ముక్కారూపానంద రెడ్డి దూసుకుపోతుండడం తో టిడిపి ఎన్నడూ లేని విధంగా పెనగలూరు మండలంలో బలపడుతుందని పలువురు తెలియజేస్తున్నారు. ఎన్నికల ముందరే అనేకమంది ముఖ్య నాయకులు టిడిపి చెంతకు చేరడం, వైసీపీ పాలనలోని ఐదేళ్లలో కొందరు బాగుపడ్డారు కానీ కష్టపడ్డ నాయకులకు, కార్యకర్తలకు ఎటువంటి న్యాయం జరగలేదని భారీగా అసంతృప్తి వెళ్ళగకుతూ టిడిపికి జై కొట్టడంతో ఆ దెబ్బ నియోజకవర్గ వ్యాప్తంగా వైసిపి పై పడిందని , అందుకే వైసిపి ఘోర ఓటమిని చవిచూసిందని పలువురు తెలియజేస్తున్నారు. ప్రస్తుతం అనేక మంది వైసీపీ నాయకులు టిడిపిలో చేరేందుకు టిడిపి నాయకులను ప్రసన్నం చేసుకునేందుకు కసరత్తు ప్రారంభించారు. తమకు తెలిసిన వారి ద్వారా టిడిపి నాయకులను కలుస్తూ పార్టీలో చేరేందుకు జోరుగా చర్చలు కొనసాగిస్తున్నారని పలువురు చర్చించుకుంటున్నారు.

### ఏక చక్రాధిపత్యం కొంపముంచిందా?

పెనగలూరు మండలంలో వైసిపి అధికారం లో ఉన్ననాళ్లు ఒకరిద్దరి చేతుల్లోనే అధికారం ఉండడం, వారి పెత్తనంతోనే మిగిలిన నాయకులకు కానీ కార్యకర్తలకు కానీ న్యాయం జరగకపోవడం, పార్టీ అధికారంలో ఉన్న ఎటువంటి పనులు జరగకపోవడం, వర్గ విభేదాలు, అసమ్మతులు ఎక్కువ అవ్వడంతోనే వైసీపీకి పెనగలూరు మండలంలో దెబ్బ పడిందని, వైసీపీకి కరుడు కట్టిన వీరాభిమానులుగా ఉన్న వారు, వైయస్సార్ అభిమానులు కూడా పార్టీనీ టిడిపిలో చేరడంతో మండలంలో ప్రస్తుతం వైసీపీ రివర్స్ గేర్ లో వెళుతుందని, టిడిపి జోరు కొనసాగుతుందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

### పెనగలూరు మండలంలో రూపానంద రెడ్డి మార్క్,

రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ముక్కారూపానందరెడ్డి పెనగలూరు మండలం పై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వైసిపికి పట్టుకొమ్మలుగా ఉన్న నాయకులను, బలమైన నాయకులను టిడిపిలోకి రప్పించేందుకు భారీగానే కసరత్తు చేసి సక్సెస్ అయ్యారు. రూపానంద రెడ్డి మార్కు రాజకీయాల కొనసాగించడంతో గతంలో ఎన్నడూ లేని విధంగా బలమైన నాయకులు టిడిపిలో చేరడం, భారీగా వైసిపి మెజార్టీ తగ్గడంతో రైల్వేకోడూరు నియోజకవర్గం లో జనసేన విజయం సాధించిందని పలువురు తెలియజేస్తున్నారు. రైల్వే కోడూరు నియోజకవర్గంలో వైసీపీలో రెడ్ల ప్రాబల్యం అధికంగా ఉన్న సమయంలో టిడిపి ఇన్చార్జ్ కూడా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో అనేకమంది వైసీపీలో అసంతృప్తిగా ఉన్న రెడ్డి సామాజిక వర్గం నేతలు టిడిపి బాట పట్టడంతో కంచుకోట అనుకున్న ప్రాంతాలను బద్దలు కొట్టే అవకాశం రూపానంద రెడ్డి సైన్యానికి సాధ్యమైంది. మరి రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఈ ఐదు సంవత్సరాల లో పెనగలూరు మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపి టిడిపికి కంచుకోటగా మార్చేందుకు ముక్కా రూపనంద రెడ్డి తన మార్కు రాజకీయాన్ని మొదలు పెట్టారని పలువురు చర్చించుకుంటున్నారు. మొత్తానికి గత నాలుగు ఎన్నికల వరకు వైసిపికి కంచుకోటగా ఉన్న పెనగలూరు మండలంలో ఈసారి మాత్రం సీన్ పూర్తిగా రివర్స్ అయిందని పలువురు చర్చించుకుంటున్నారు.

## పులపతూరి ఆధ్వర్యంలో ఒక చెట్టు -అమ్మ కోసం



ఓబులవారిపల్లి మేజర్‌న్యూస్: ప్రధాని నరేంద్ర మోడీ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రారంభించిన ఉద్యమం ఒక చెట్టు అమ్మ కోసం కార్యక్రమంకి సంఘీభావంగా రైల్వే కోడూరు నియోజ కవర్గం మంగంపేట గ్రామం నందు బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు పులపత్తూరి రామసుబ్బారెడ్డి సోదరుడు సుదర్శన్ రెడ్డితో కలసి రోడ్డుకి ఇరువైపులా చెట్లను నాటి తన మాతృమూర్తి చిత్రపటంతో ప్రధాని నరేంద్ర మోడీ పర్యావరణం పరిరక్షణకు ఇచ్చిన పిలుపుమేరకు చెట్లను నాటారు ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు పులపతూరి రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రకృతి ప్రేమికుడు భారత ప్రధాని నరేంద్ర మోడీ జీ చేపట్టిన మంచి కార్యక్రమం చెట్లు నాటి పర్యావరణ పరిరక్షణ బాధ్యతకు పిలుపునివ్వడం అటువంటి మంచి కార్యక్రమంలో భాగస్వాములైనందుకు చాలా సంతోషంగా ఉందన్నారు చెట్లను నాటడం ద్వారా భావితరాలకు మంచి వాతావరణం అందించడంతోపాటు నీడను వాతావరణం లోని వేడిని తగ్గించవచ్చని వర్షాలు పడే దానికి చెట్లు ఎంతగానో దోహద పడుతుందని ప్రతి చెట్టు ఒక తల్లి లాగా ప్రాణవాయువు ఆక్సిజన్ అందించడంలో మానవాళి సంరక్షణకు తోడ్పడుతుందన్నారు ఈ కార్యక్రమంలో సురేంద్ర కరుణ కోటి హరి రాజా బిజెపి కార్యకర్తలు మంగంపేట వాసులు పాల్గొన్నారు.




# కోళ్లబైలులో తాగునీటి సమస్య పరిష్కరించాలి : సిపిఐ




మదనపల్లె,మేజర్ న్యూస్ : ఏపీ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అన్నమయ్య జిల్లా సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి తోపు క్రిష్ణయ్య ఆధ్వర్యంలో మదనపల్లి మండల అభివృద్ధి కార్యాలయం ఎదుట కోళ్ళబైలు 1,2 సచివాలయాల పరిధిలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఎంపీడీవో కార్యాలయం ఎదుట సోమవారం నిరసన వ్యక్తం చేశారు. దీర్ఘకాలంగా సమస్యపై నిర్లక్ష్యం తగదని, అ ప్రాంతంలో వున్నవారంతా రోజు కూలీ చేసు కొని జీవనం సాగించేవారని,కూలీ చేస్తే కుండ కాలాలి,లేదంటే ఎండ కాలాలి అన్న చందంగా జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ట్యాంక్ 650 రూపాయలకు కొనుగోలు చేయాలంటే మరింత ఇబ్బందిగా మారిందని పేర్కొన్నారు.వెంటనే ఈ సమస్యను పరిష్కరించి తాగనీరు అందించాలని డిమాండ్ చేశారు.మదనపల్లి ఎంపీడీఓ భాను ప్రసాద్,ఎంపిపి రెడ్డెమ్మ,వెలుగు చంద్రకు ఏఐటియుసి నాయకులు సాంబశివ, తోపు కృష్ణప్ప, చంద్ర శేఖర్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా కృష్ణప్ప, సాంబశివ మాట్లా డుతూ కోళ్లబైలు ఇందిరమ్మ ఇండ్లు వైయస్సార్ కాలనీలో గత డిసెంబర్ నుండి నీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు.దీనిపై పలుమార్లు అదికారులకు తెలియజేసిన సమస్య పరిష్కారం కాలేదన్నారు.బాబు కాలనీలో 15 రోజులకు ఒకసారి తాగునీటిని వదులుతున్నారని ఇవి ఏమాత్రం సరిపోవడం లేదని,సిసి రోడ్లు,పారిశుధ్య పనులు చేయూలని కోరారు. ఎంపిపి, ఎంపిడిఓలు మాట్లాడుతూ రానున్న రెండు రోజుల్లో తాగునీటి సమస్యను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనంత్, రమణమ్మ, మురళి, రాజ్యలక్ష్మి, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుడు మృతి



మదనపల్లె క్రైమ్ మేజర్ న్యూస్ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుడు మృతి చెందినట్లు మదనపల్లె తాలూకా సిఐ శేఖర్ తెలిపారు. సోమవారం సాయంత్రం సీఐ మీడియాతో మాట్లాడుతూ.. వర్షం వస్తోందని మండలం లోని బొమ్మను చెరువు పంచాయతీ కోడగుండ్లపల్లికి చెందిన రెడ్డెప్ప కొడుకు రాజశేఖర్(20) ద్విచక్ర వాహణాన్ని వేగంగా నడిపి ఈ నెల 18 రాత్రి మదనపల్లె మండలం లోని బొమ్మనచెరువు రోడ్డు, దండువారిపల్లె వద్ద అదుపు తప్పి పడటంతో తీవ్ర గాయాలైన విషయం పాఠకులకు తెలిసిందే అన్నారు. బాధితున్ని 108 లో స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించగా, డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం అందించారు. అయినా అతని ఆరోగ్యం కుదుటుపడక పోవడంతో మెరుగైన వైద్యం కోసం వెంటనే బెంగుళూరుకి తరలించారు. ఆదివారం రాత్రి రాజశేఖర్ మృతి చెందినట్లు సీఐ తెలిపారు. రాజశేఖర్ కు పెళ్లి జరిగి మూడు నెలలయిందని, అతని మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయని చెప్పారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# చిన్నారిని ఆశీర్వదించిన ముక్కా రూపానంద రెడ్డి కుటుంబ సభ్యులు



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: ఓబులవారిపల్లి మండలం బోటు మీద పల్లి కాకర్లవారి పల్లి గ్రామానికి చెందిన కట్ట సుబ్బరాయుడు ఆహ్వాన మేరకు కట్ట నాగరాజు జస్మిత కుమారుడు మణికంత పుట్టినరోజు వేడుకకు రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కారూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి ముక్కా విశాల్ రెడ్డి ముక్కా సాయి వికాస్ రెడ్డి హాజరైనారు శుభాకాం క్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటయ్య నాయుడు ఓబులవారి పల్లి మండల నాయకులు కార్యకర్తలు కాకర్లపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# యువతి హత్య కేసులో ముద్దాయికి యావజ్జీవ కారాగార శిక్ష, రూ.లక్ష 50 వేలు జరిమానా

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక పట్టణం లో ని టూ టౌన్ పరిధిలో దాదాపు ఏడు సంవత్సరాల క్రితం హైందవి (21) అనే యువతి దారుణ హత్య కేసులో ముద్దాయి నవీన్ కుమార్ కు యావజ్జీవ కారాగార శిక్ష, రూ.1 లక్ష 50 వేలు జరిమానా విధిస్తూ ప్రొద్దుటూరు సెకండ్ ఏ.డి.జె కోర్టు జడ్జి శ్రీ జి.ఎస్ రమేష్ కుమార్ సోమవారం తీర్పు ఇచ్చారని టూ టౌన్ సిఐ అబ్దుల్ కరీం తెలిపారు. స్థానిక గోకుల్ నగర్ కు చెందిన కడపన జయప్రకాశ్ రెడ్డి కుమార్తె కడపన హైందవి హైదరాబాద్ నందు బీటెక్ పూర్తి చేసి ప్రొద్దుటూరులో బ్యాంక్ కోచింగ్ తీసుకుంటూ వుండగా, ఆమె ఇంటి కింద పోర్షన్‌లో నివాసముండే రాజుపాలెం మండలం టంగుటూరు గ్రామానికి చెందిన చింత కుంట నవీన్ కుమార్ హతురాలను చూసి ఇష్టపడినట్లు, ఆ తర్వాత ముద్దాయి బండి పెట్రోల్ అయిపోగా గమనించిన హైందవి తన బండిలో పోయి పెట్రోల్ పట్టించుకునిరా అని తెలపగా ముద్దాయి సరే అని హైందవి ని వాళ్ళ ఇంటిదగ్గర వదిలిపెట్టి హైందవి ఒక్కతే ఇంటిలో ఉన్నట్లు గమనించిన ముద్దాయి నవీన్ కుమార్ అదనుగా భావించి హైందవి చేయి పట్టుకుని బలవంతం చేసినట్లు హైందవి ఛీ కొట్టి వదలమని అరువగా ముద్దాయి నవీన్ కుమార్ భయపడి అక్కడ ఉన్న కత్తి తీసుకొని హైందవి గొంతులో పొడిచి రక్త గాయం కలిగేసినట్టు హైందవి సదరు రక్తదాయంతో చనిపోయిందని వివరించారు. ముద్దాయి నవీన్ కుమార్ హైందవి మెడలోని బంగారు గొలుసు, చెవులకు ఉన్న జూమ్కీ కమ్మలు, సెల్ ఫోను, స్కూటీని తీసుకొని, స్కూటీని పెట్రోలు బంకు వద్ద వదలి పారిపోయాడని, ఈ కేసులో ముద్దాయి ని అరెస్టు చేసి ఛార్జ్ షీట్ దాఖలు చేయగా, ప్రొద్దుటూరు 2వ ఏడిజె కోర్టు నందు విచారణ జరిగి, సోమవారం ముద్దాయికి యవజీవ కారాగార శిక్ష మరియు 1 లక్ష 50 వేలు జరిమానా విధించారు. ఫైన్ కట్టలేని పక్షంలో అదనంగా 6 సంవత్సరాల 9 నెలలు జైలు శిక్ష విధించారని వివరించారు.

# నీట్ పరీక్ష పేపరు లీక్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ర్యాలీ



కమలాపురం మేజర్ న్యూస్ నిట్ పరీక్ష లీకేజీకి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మండల నాయకుడు సుబ్బు తెలిపారు, సోమవా రం కమలాపురం మండలంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సుబ్బు మాట్లాడుతూ నీట్ పరీక్ష నిర్వహిస్తున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ టి ఏ) ని వెంటనే రద్దు చేసి, ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం వైద్య విద్య ప్రవేశ పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు, ఇటీవల నీట్ ఫలితాలు భారతదేశంలోని విద్యార్థులందరిని ఆశ్చర్యానికి గుర్తు చేశాయని, 68 మంది విద్యార్థులు మొదటి ర్యాంకు పొందటం, గ్రేస్ మార్కులు ఇంప్లిమెంటేషన్ చేయటం, జూన్ 14న విడుదల చేయాల్సిన నీట్ ఫలితాలను జూన్ 4వ తేదీన సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ రోజున రిజల్ట్ ఇవ్వడం చూస్తుంటే ఇవన్నీ నీట్ పరీక్ష సరిగ్గా నిర్వహించలేదనే సందేహాలకు అద్దం పడుతున్నాయని ఆయన అన్నారు. సుప్రీంకోర్టు సైతం నీట్ ఎగ్జామ్ నిర్వహణలో అవకతవకలు జరిగా యని, వాటిని అంగీకరించాలి అని సూచించినా ఇంతవరకు నీట్ పరీక్షను రద్దు చేయకపోవడం కేంద్ర ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి నిదర్శన మన్నారు, నీట్ పరీక్షను వెంటనే రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేశారు.

# పీహెచ్డీ ప్రవేశాలకు ఇంటర్వ్యూలు ప్రారంభం

కడప వైవీయూ మేజర్ న్యూస్: ఏపీఆర్సెట్ లో అర్హత సాధించిన విద్యార్థులకు పీహెచ్డీ ప్రవేశాల ప్రక్రియ రాష్ట్రవ్యాప్తంగా సోమవారం మొదలైంది. అందులో భాగంగా కడప యోగి వేమన విశ్వవిద్యాల యంలో తొలిరోజు ఫైన్ ఆర్ట్స్, మెటీరియల్ సైన్స్ అండ్ నానో టెక్నాలజీ సబ్జెక్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల నుంచి సబ్జెక్ట్ ఎక్స్ పర్ట్స్ ను ఆహ్వానించి ఇంటర్వ్యూలను కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా యోగి వేమన విశ్వవిద్యాలయం ప్రవేశాల సంచాలకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ మార్గదర్శకం మేరకు ఇంటర్వ్యూలో ఏర్పాట్లు పూర్తిచేసి నిర్వహిస్తున్నమన్నారు.ఈ నెల 25వ తేదీన మ్యాథమెటిక్స్ , పొలిటికల్ సైన్స్ సబ్జెక్టులకు, 26వ తేదీన మ్యాథమెటిక్స్, 27వ తేదీన సైకాలజీ సబ్జెక్టులకు ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. విద్యార్థులు రీసెర్చ్ ప్రపోజల్ తో పాటు అన్ని రకాల అర్హత పత్రాలతో ఆయా తేదీలలో ఉదయం 10 గంటలకు హాజరు కావాలని సూచించారు. సైకాలజీ, మ్యాథమెటిక్స్ సబ్జెక్టుల వారు విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ లో హాజరుకావాలని, పొలిటికల్ సైన్స్ విద్యార్థులు ఆర్ట్స్ బ్లాక్ లో సంబంధిత శాఖలో హాజరు కావాలని సూచించారు

# కౌలు రైతులను గుర్తించి కార్డులు ఇప్పించాలి



కమలాపురం మేజర్ న్యూస్ కమలాపురం వ్యవ సాయ డివిజన్ పరిధిలోని మండలాలలో కౌలుకు భూము లు సాగు చేసుకుంటున్న రైతు లను గుర్తించి వారికి కవులు కార్డులు ఇప్పించే విధంగా చూడా లని ఏడిఏ నరసింహారెడ్డి అన్నారు, సోమవారం మధ్యాహ్నం సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయం కమలాపురం నందు కమలాపురం వ్యవసాయ డివిజన్ పరిధిలోని ఎర్రగుంట్ల వల్లూరు కమలాపురం వీరపు నాయినపల్లి మండలాల గ్రామ వ్యవసాయ సహాయకులకు సమావేశం నిర్వ హించారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ భూసార పరీక్షల వలన లాభాలు మట్టి నమూనాలు ఏ విధంగా సేకరించవలెనో ఆర్ బి కె సిబ్బందికి తెలియ జేయడ మైనదని తెలిపారు, సమస్యత్మ నేలలను గుర్తించి రైతుల భాగస్వామ్యం తో మట్టి నమూనాలు సేకరించాలని తెలిపారు, రైతుల పొలాలను సందర్శించి రైతులకు పంటల పైన సలహాలు సూచనలు ఇవ్వాలని తెలిపారు, కౌలు రైతులను గుర్తించి కౌలు కార్డ్స్ ఇప్పించేవిధంగా చూడాలన్నారు, అందరూ రైతు భరోసా కేంద్రాలలో ఎరువులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు, అందరు ఆర్‌బికె ఇంచార్జెస్ సమయపాలన పాటించి రైతులకు అందుబాటులో ఉండాలని కోరారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు ఎం.సరస్వతి, వల్లూరు వ్యవసాయ అధికారి సాయిజ్యోతి, ఎం శ్యాంబాబు, వ్యవసాయ విస్తరణది కారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

# 30న బలిజ ఉచిత వివాహాల పరిచయ వేదిక




మదనపల్లె,మేజర్ న్యూస్ : ఈనెల 30న అన్నమయ్య , చిత్తూరు జిల్లాల పరిధిలో మదనపల్లి నందు జరిగే బలిజ ఉచిత వివాహాల పరి చయ వేదికను జయప్రదం చేయాలని శ్రీకృష్ణ దేవరాయల కాపు సేవాలయ సొసైటీ ఎండి లు నరసయ్య,మేనేజింగ్ డైరెక్టర్ పవన్ తేజ మరియు బలిజ జనసేన నాయకులు ఆంజనేయులు,దారం అనిత,దారం హరి,జంగాల శివరాం రాయల్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బలిజ బిడ్డలను వారి తల్లితండ్రులు ఉన్నత చదువులు చదివిం చడంతో, ఉద్యోగ, వ్యాపార, ఉపాధి రంగాల్లో స్థిర పడుతున్నారని,అయితే వారికి సరైన సమయంలో వివాహం చేయడంలో మానసికంగా ఇబ్బంది పడుతున్నారని, ఈ సమస్య పరిష్కారం కోసమే బలిజ ఉచిత వివాహాల పరిచయ వేదికను ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించారు. మదనపల్లి పట్టణం జేసియం కమ్యూనిటీ హాల్ నందు అదివారం 30వ తేది ఉదయం 8 గంటల నుండి రాత్రి వరకు జరుగుతుందన్నారు. అన్నమయ్య చిత్తూరు జిల్లాల్లో అధికంగా వున్న బలిజ సోదరులు, ంవారి కుటుంబాలు ఈ అవ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాగభూషణం, లోకేష్ పాల్గొన్నారు.

## డిఎస్పీ డాక్టర్ యశ్వంత్‌ను అభినందించిన మాజీ ఎంఎల్సి

జమ్మలమడుగు మేజర్ న్యూస్ జూన్ 24: జమ్మలమడుగు డిఎస్పి డాక్టర్ యశ్వంత్‌ను ఎక్స్ ఎమ్మెల్సీ దేవుడి నారాయణరెడ్డి, శివనాథ రెడ్డి అభినందించారు. మే 2024 ఎలక్షన్లో ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా జాగ్రత్తలు తీసుకోవడంలో డిఎస్పి యశ్వంత్ ముఖ్యపాత్ర పోషించారని దేవగుడి నారాయణరెడ్డి కొనియాడారు. అనంతరంమాజీ ఎమ్మెల్సీ శివనాథరెడ్డి మాట్లాడుతూ ఎలక్షన్ల సమయంలో డీఎస్పీ యశ్వంత్ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేశారని అభినందించారు. కార్యక్రమంలో టిడిపి అధికార ప్రతినిధి శ్రీనివాసులు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరులో సంచలనం సృష్టించిన యువతి హత్య కేసు

## ముద్దాయికి యావజ్జీవ కారాగార శిక్ష

## రూ1 లక్ష 50 వేలు జరిమానా

ప్రొద్దుటూరు క్రైం మేజర్‌న్యూస్: ప్రొద్దుటూరు టూ టౌన్ పరిధిలో దాదాపు ఏడు సంవత్సరాల క్రితం హైందవి (21) అనే యువతి దారుణ హత్య జరిగింది ఈ కేసులో ముద్దాయి నవీన్ కుమార్ కు యావజ్జీవ కారాగార శిక్ష, రూ.1 లక్ష 50 వేలు జరిమానా విధిస్తూ ప్రొద్దుటూరు సెకండ్ ఏ డి జె కోర్టు జడ్జి జి ఎస్ రమేష్ కుమార్ సోమవారం తీర్పు ఇచ్చారు హతురాలు హైందవి( 21) కడపకు చెందిన రామిరెడ్డి కుమారుడు జయప్రకాశ్ రెడ్డి, 57 అనే వ్యక్తి కుమార్తె .ఈయన ప్రొద్దుటూరు లోని , షిర్డీ సాయి జూనియర్ కాలేజ్‌లో లెక్చరర్‌గా పని చేసేవారు వీరు ప్రొద్దుటూరులోని గోకుల్ నగర్ ప్లాట్ నంబర్ 25లో మిద్దె పైన నివాసం ఉండేవారని పోలీసులు తెలిపారు రాజు పాలెం మండలం టంగుటూరు గ్రామానికి చెందిన ముద్దాయి నవీన్ కుమార్ చింత కుంట నరసింహులు కుమారుడని పోలీసులు తెలిపారు కేసు సంబంధించి వివరాల్లోకి వెళితే హతురాలు హైందవి హైదరాబాద్ లో బీటెక్ పూర్తి చేసి ప్రొద్దుటూరులో బ్యాంక్ కోచింగ్ తీసుకుంటూ ఉండేదని తెలిపారు హైందవి తల్లి గవర్న మెంట్ టీచర్ గా,తండ్రి ప్రైవేట్ కాలేజీ నందు లెక్చరర్ గా పనిచేస్తుండేవారు. ముద్దాయి నవీన్ కుమార్ అతని స్నేహితులు కలిసి ఫిర్యాది ఇంటి కింది పోర్షన్లో ఉండేవారని చెప్పారు గత 2017 మార్చి 12 వతేదీ వరకు బాడుగకు ఉండి కాలేజీకి పోతూ చదువు కుంటుండేవారని తెలిపారు.ఈ నేపథ్యంలో ముద్దాయి నవీన్ కుమార్ హతురాలును చూసి ఇష్టపడినట్లు పేర్కొన్నారు తరువాత 2017 మే 16 వ తేదీన ముద్దాయి అతని మిత్రులు సదరు రూపము లను ఖాళీ చేసినట్లు అందులో తెలిపారు అయితే 2017 జులై 21 వతేదీన ముద్దాయి నవీన్ కుమార్ స్నేహితుడు హరికృష్ణ తన గర్ల్ ఫ్రెండ్ తో మాట్లాడాలని, ఏదైనా ఒక రూము చూడమని ముద్దాయికి చెప్పగా ముద్దాయి నవీన్ కుమార్ ఇంతకుముందు తను బాడుగకు ఉన్న (పిర్యాది ఇంటిలో) ఉన్న పక్క పోర్షన్ స్నేహితుడైన ప్రవీణ్ కుమార్ రెడ్డి ని అడిగి రూము తాళం చెవి తీసుకొని తన స్నేహితుడు హరికృష్ణ కు ఇవ్వడం జరిగింద న్నారు ఇందులో హరికృష్ణ అనే వ్యక్తి మోటార్ సైకిల్ తీసుకొని పెట్రోల్ పట్టుకొని రావడా నికి పోతుండగా మధ్యలో బండిలో పెట్రోల్ లేక పోవడం వల్ల బండిని అక్కడ నిలిపాడని ఆ సమయంలో హతురాలు హైందవి తన స్కూటీలో అటు వైపు వస్తూ చూసి బండికి ఏమైందని అని అడగగా ముద్దాయి నవీన్ బండిలో పెట్రోల్ అయిపోయిందని చెప్పాడని తెలిపారు హైందవి తనను ఇంటి దగ్గర డ్రాప్ చేసి ఈ బండిలో పోయి పెట్రోల్ పట్టించుకునిరా అని తెలిపిందని పేర్కొన్నారు ముద్దాయి సరే అని హైందవి ని వాళ్ళ ఇంటిదగ్గర వదిలిపెట్టి హైందవి ఒక్కతే ఇంటిలో ఉన్నట్లు గమనించిన ముద్దాయి నవీన్ కుమార్ అదే అదనుగా భావించి హైందవి చేయి పట్టుకుని బలవంతం చేశాడని దీంతో హైందవి ఛీ కొట్టి వదలమని అరువగా ముద్దాయి నవీన్ కుమార్ భయపడి అక్కడ ఉన్న కత్తి తీసుకొని హైందవి గొంతులో పొడవడంతో తీవ్రంగా గాయపడిన హైందవి చనిపోయిందని ముద్దాయి నవీన్ కుమార్ హైందవి మెడలోని బంగారు గొలుసు, చెవులకు ఉన్న జూమ్కీ కమ్మలు, సెల్ ఫోను, స్కూటీని తీసుకొని, స్కూటీని పెట్రోలు బంకు వద్ద వదలి పారిపోయాడని పేర్కొన్నారు ఈ కేసులో అప్పటి టూ టౌన్ సిఐ యు సదాశివయ్య ఫిర్యాది ఇంటి మధ్యలో ఉన్న టింబర్ డిపో లోని సీసీ కెమెరా ద్వారా ముద్దాయి, హైందవి కలిసి స్కూటీ లో పోయినట్లు తెలిసిందన్నారు పాత బస్టాండ్ పెట్రోల్ బంకు వద్ద ఉన్న సిసి ఫుటేజ్‌లో ముద్దాయి పెట్రోల్ పట్టించుకున్నట్లు పిఎన్ఆర్ కాంప్లెక్స్ నందు ముద్దాయి తన రక్తపు మరకలు కలిగిన ప్యాంటును ఎవరైనా గుర్తు పడతారని పిఎన్ఆర్ కాంప్లెక్స్‌లో ఒక జీన్స్ ప్యాంట్లు కొనినట్టు సదరు రెడీమేడ్ షాప్ నందు ఉన్న సిసి ఫుటేజీ ద్వారా గుర్తించారు సి ఐ సదాశివయ్య ఈ కేసులో ముద్దాయి ని అరెస్టు చేసి ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. ఈ కేసు ప్రొద్దుటూరు 2వ ఏడిజె కోర్టు నందు జూన్ 24 సోమవారం విచారణ జరిగింది జడ్జి జి ఎస్ రమేష్ కుమార్ 2వ ఏడిజె కోర్టు ప్రొద్దుటూరు తుది తీర్పు చెబుతూ ముద్దాయికి యవజీవ కారాగార శిక్ష , 1 లక్ష 50 వేలు జరిమానా విధించారు. ఫైన్ కట్టలేని పక్షంలో అదనంగా 6 సంవత్సరాల 9 నెలలు జైలు శిక్ష విధించారు ఈ కేసును పి పి బి రాంప్రసాద్ రెడ్డి తన బలమైన వాదనలతో ముద్దాయికి శిక్ష పడేలా వాదించారని తెలిపారు. ఈ కేసును సరైన సమయంలో సాక్షులను కోర్టు హాజరు పరిచి ముద్దాయికి శిక్ష పడేలా చేసిన కోర్ట్ మానిటరింగ్ సిబ్బంది హెచ్ సి 721 ఎ నాగరాజు పొద్దుటూరు రూరల్ పిఎస్ పి సి 2812 ఎం యులు పొద్దుటూరు టూ టౌన్ పిఎస్ సిబ్బంది ని జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ప్రత్యేకంగా అభినందించారు

# ఒలంపిక్ డే సందర్భంగా ర్యాలీని నిర్వహించిన మాధురి స్కూల్ యాజమాన్యం

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుండుపల్లె ఎస్సై హుస్సేన్, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు





సుండుపల్లి మేజర్ న్యూస్ : సుండుపల్లి మండల పరిధిలోనే ఉన్న మాధురి స్కూల్ యజమాన్యం ఒలంపిక్ క్రీడ దినోత్సవం సందర్భంగా విద్యార్థులచే ర్యాలీని నిర్వహించింది. ఈ కార్యక్రమానికివిద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, మండల పోలీస్ అధికారి హుస్సేన్, మాధురి స్కూల్ కరస్పాండెంట్ సుధాకర్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఒలింపిక్ జ్యోతిని వెలిగించి ర్యాలీని జయప్రదం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శాంతికి చిహ్నంగా ఉన్నాయని, క్రీడల వల్ల విద్యార్థులకు విద్యార్థినిలు మానసిక ఉల్లాసం పొందుతారని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై హుస్సేన్ విద్యార్థులకు ఒలింపిక్ క్రీడల గురించి తెలియజేస్తూ క్రీ. పూ 8వ శతాబ్దంలో ప్రాచీన గ్రీకు సామ్రాజ్యమనే రాజ్యాలుగా చీలిపోయి ఉండేది గ్రీకు రాజ్యాల మధ్య తరచుగా యుద్ధాలు జరుగుతుండేవి. శాంతి సామరస్యాలకు క్రీడలు పరిష్కారం చూపుతాయని గ్రహించిన గ్రీకులు క్రీస్తుపూర్వం 776లో మొదటిసారిగా ఈ క్రీడలను నిర్వహించారు. అప్పటినుంచి క్రీ శ 393 వరకు ప్రతి నాలుగేళ్లకు ఒకసారి ఒలంపిక్ క్రీడలు సాఫీగా నిర్వహించారు. ఈ ఒలంపిక్ క్రీడోత్సవాల సమయంలో యుద్ధాలను కూడా ఆపేవారు. ఒలంపిక్ క్రీడలను ఆరంభంలో ఒక్కరోజు మటుకే నిర్వహించే వారిని కానీ కాల ప్రమేనా జనాదన్న పిలవడంతో పోటీలో నిర్వహించే రోజులు సంఖ్య క్రీడాంశాల సంఖ్య పెరుగుతూ పోయింది. ఈ క్రీడలు జరిగే సమయంలో ప్రజలు తమ తమ పనులను ఆపివేసి ఒలంపియా స్టేడియానికి పరుగులు తీసేవారు. రోమన్ చక్రవర్తి థియోడోసియాస్ గ్రీకు సామ్రాజ్యాన్ని జయించి ఈ ఒలంపిక్ క్రీడలను నిషేధించాడు. రోమన్ చక్రవర్తి థియో డోసియస్ కారణంగా మరుగున పడిన ఒలంపిక్ క్రీడలను తిరిగి జీవం పోసిన ఘనత ఫ్రాన్స్ కు చెందిన క్రీడా పండితుడు ఫియరీ డి కోబర్టిన్ కే దక్కుతుంది. కాబట్టి ఇతడు ఆధునిక ఒలంపిక్ క్రీడల పితామహుడిగా ప్రసిద్ధి చెందినాడు. 1916లో బెర్లిన్ లో జరగాల్సిన మొదటి ప్రపంచ యుద్ధం కారణంగా రద్దయినాయి. మళ్లీ 1940, 1944 లో జరగాల్సిన హెల్సింకీ, లండన్ ఒలింపిక్ క్రీడలు కూడా రెండవ ప్రపంచ యుద్ధం కారణంగా రద్దు అయినాయి. ఒలంపిక్ క్రీడలు ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి నెహవించబడతాయని ఉద్దేశించి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాధురి స్కూల్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునీయులు, విద్యార్థిని,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల ఫిర్యాదుల వేదిక కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించాలి

### ఎప్పటికప్పుడు అర్జీదారుల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలి

### అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ పరిధి దాటరాదు

### జిల్లా కలెక్టర్ యం.అభిషిక్త్ కిషోర్



రాయచోటి, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల ఫిర్యాదుల వేదిక కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ యం.అభిషిక్త్ కిషోర్ అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్లోని సమావేశ హాలులో సోమవారం ఉదయం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం- పిజిఆర్ఎస్) కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు జేసి ఫర్మన్ అహ్మద్ ఖాన్, ఎస్డిసి రామసుబ్బయ్య ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఎన్నికల అనంతరం మళ్లీ మొదలుపెట్టడం జరిగిందన్నారు. ప్రతి సోమవారం జరగాల్సిన ఈ కార్యక్రమాన్ని ఎంతో సీరియస్ గా ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలన్నారు. గతంలో స్పందనలో ఏవైతే ప్రజల నుండి అర్జీలు స్వీకరించి పెండింగ్లో ఉన్నాయో వాటిని ఈ కార్యక్రమానికి బదిలీ చేయడం జరిగింది. అప్పటి లాగిన్ ఐడీలతోనే ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ఆన్లైన్ సిస్టంలో కూడా లాగిన్ అయ్యి ఫిర్యాదులను నాణ్యతగా పరిష్కరించాలి. ఈ కార్యక్రమం పై ప్రభుత్వం చాలా ఎక్కువ ఫోకస్ పెడుతుంది. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేసే అవకాశం కూడా ఉంది. ప్రతి గ్రీవెన్స్ను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తుంది. కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలి. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులు వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలి. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారు. వారి సమస్యను సావధానంగా వినాలి సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలి. వాటిని బాధ్యతగా పరిష్కరించాలి. ఏవైనా తమ పరిధిలో పరిష్కారం చూపలేని వాటిని తనపై ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేయాలి. జిల్లావ్యాప్తంగా మండల, డివిజన్ ప్రధాన కేంద్రాలలో క్షేత్రస్థాయిలో కూడా నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించి బాధ్యతగా చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. రామాపురం మండలం హసనాపురం గ్రామం ఎర్రంగి వాండ్ల పల్లె ఎస్సీ కాలనీకి చెందిన ఎస్. బసయ్య... తన కుమార్తె ఎస్.నాగమునమ్మ 10 వ తరగతిలో మంచి మార్కులతో పాస్ అయిందని, దేవపట్ల గురుకుల కళాశాల యందు ఇంటర్మీడియట్ లో సీటు మంజూరు చేయించాలని కలెక్టరుకు అర్జీ సమర్పించారు.పుల్లంపేట కు చెందిన ఎన్. లక్ష్మీకాంతమ్మ... తమ ఇంటికి నీటి కొళాయి కనెక్షన్ కొరకు డబ్బులు చెల్లించామని, త్వరితగతిన కుళాయి కనెక్షన్ ఇప్పించాలని కలెక్టరుకు అర్జీ సమర్పించారు.పీలేరు మండలం కావలి పల్లె పంచాయితీ ముల్లగూర వాండ్లపల్లికి చెందిన ఎం. సుబ్బరామయ్య... గ్రామంలో తమ పొలానికి వెళ్లడానికి దారి సమస్య ఏర్పడిందని విచారణ చేసి దారి సమస్యను పరిష్కరించాలని విన్నవిస్తూ కలెక్టరుకు అర్జీ సమర్పించారు.